thing for that matter including the Janata Party, on account of urban pressures, the pressures from the urban community, like the organised labour, organised students, organised Government Servants but we have neglected almost in all the places even now and for some time to come in future, the agricultural sector which has not organised so well. Is it not necessary that we should have pressure in order to do some goodthings? When we realise these things, there is need for giving more fund and there is a need for changing the allocati ons here and there I have been pleading that more allocations can be given to the agri- cultural and allied services which alone can bring improvement and prosperity in the rural areas.

People say everytime about the price rise. Nobody bothers about the foodgrains. I think, taken the figures, by taking the base year 1970-71 as 100, the index shows for cereal, by the end of March, 1977 165% only, pulses 95% vegetables 46%. But the agricultural commodities put together the average is 73%. As against this the diesel required by the farmer, the kerosine required, the cement required, the fertilizers, pesticides, cloth, agricultural implements, tractors, pumpsets, electric energy—all these have gone up by 25% whereas all the commodities put together the prices have gone to only 73%. Who is making hulla balloo? It is the persons who live in the cities, the organised community, in the urban area who did not want to pay more to the farmer. The farmar is getting nothing. At what rate he is getting, nobody is bothered. At the all India level—recently when I visited Delhi—all the M.Ps. are agitated over this issue for unnecessary price rise in foodgrains but nobody is looking to the in-puts required for the farmer. Have we reduced sales-tax on agricultural implements? on tractors, on fertilizers? Nothing. There is therefore a need. I beg of the Finance Minister, as he has ritghtly reduced the sales-tax on the sale of Ambassador, Fiet and other cars, there is need to reduce the sales tax on agricultural implements, pump sets, so that we may have more production in the State and more production alone can bring the prices of all the commodities, and it can alone provide employment to other areas.

12-00 noon

How is the city? I would suggest that there should be change in the timing of the Secretariat and other Departments with one or one and a half hour variation to the Heads of Departments. So also, schools and colleges. The traffic in the city, the transport system, has become so unmanageable. I would suggest that if you change the timing of the offices there will be a lot of relief. So also, schools and colleges. It can be comprised in three hours. At 9 O clock offices can be started as in other places. Lot of productive energy is wasted after 10.30 and 11 A.M. Therefore, there is need for this also.

We must take the administrative reforms, what I suggest is the posting of Officers. Unless you post a right man in the right Job, it is very difficulty. Some times we do not seem to take much care at the time of posting. After posting a wrong person, it becomes very difficult to get the work done from that department. Therefore, there is need for upgrading certain posts making provision like Agriculture commissioner and the Ex-officio Secretary, how to deal and all that. we have to tackle as how to avoid the delay in getting the administrative reforms. Since our resourees are good only if attention is given and the administration is streamlined to the lower level, we will be able to do many good things. The man hours lost in strikes and lock-outs during the last three months, I had checked up, in three months time 400 times of one year. Therefore, I beg of the Members to cooperate in this.

I have one more point. Since a Commission has been appointed for enquiring into the activities of Naxalites, their encounters as well as their own activities, the unsocial, the unruly elements in all towns, in all Villages, there is more lawlessness, anarchy and chaotic conditions throughout the State because police seems to be demoralised and they are not able to take any action. Therefore, let us not contribute further to any such kind of atmosphere. Let us restrain ourselves and let us desist from it, let us not talk because a responsible Commisston has been appointed which will go into that. There is no use repeating these things in and out side because we are confronted with the same thing in other States. Therefore, let us maintain certain peaceful conditions to have an accelerated progress on all fronts, Thank you.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం):— అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఎప్రాప్రియేషను బిల్లులను బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పాలని నా సంకల్పం. ఆర్థికమంత్రిగారు ప్రజలకు అవసరమైన కార్యక్రమాల గురించి శ్రద్ధ తీసుకుని అందరి సలహా తీసుకుని అవసరమైన రీతిలో ఖర్చు చేస్తున్నారు. మనం ప్రతిపక్షంవారు కలిసి చేసిన మహత్తరమైన కార్యాలు ఎన్నో ఉన్నాయి. నిరుపేదలైన హరిజనులకు చాలా భాగం ఇండ్లు స్థలాలు ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో ఎంతో ముందుకుపోయినందుకు సంతోషమై నప్పటికి వారు ఇండ్లు కట్టుకోడానికి కొంత డబ్బు రూ.200-250 లై సా శాంక్షను చేయకపోతే వారు పూరిపాకలు కూడా వేసుకోలేరు. ఆ విధంగా వారికి సహాయ రించాలని కోరుతున్నాను. మిగతా కులాల్లో ఉన్న లాండ్ లెస్ పూర్ కు కూడా ఇండ్ల స్థలాలు యివ్వాలి. అందుకు కావలసిన మొత్తం ప్రతి జిల్లాకు ఇంత అని నిర్దిష్టంగా నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే వారితో ఒకవిధమైన సంతుష్టి ఏర్పడుతుంది. సమ్మెలు చేయడానికి ప్రభుత్వాన్ని బెదిరించడానికి దానిలో మనుషుల్ను ఆపడానికి కార్యాలయాలపై దండయాత్ర చేయడానికి అందరికి అవకాశం ఉంది. రైతులకు మాత్రం అటువంటి అవకాశం లేదు. వారు ఏ విధంగాను ధైర్యాన్ని

పూరితంగా ఉండే అవకాశాలు లేవు. రైతులు ఇప్పుడు ఊడ్పులు చేసుకునే కాలం. వారికి బాంకుల నుంచి క్రాప్ లోన్స్ ఇప్పించాలి. కాని ఇవ్వరు. చెప్పుకుంటే వినేవారు లేరు. వారియందు దయగలిగితే బాంకుల వారికి చెప్పండి క్రాప్ లోన్స్ ఇవ్వమని. ఇది నేను ఆర్థికమంత్రిగారిని కోరేది. జిల్లాలలో చాలాచోట్ల బస్సులు నడవడం లేదు. రోడ్లు సరిగా లేవు. క్రమ జిల్లాలోమ కలెక్టరును అడగండి. ఏ రోడ్లకు ప్రాముఖ్యత ఇవ్వాలో, బస్సులు నడపడానికి అవకాశం ఉందో లేదో చూసుకుని చేయాలి. పిఠాపురం తమరు వచ్చారో లేదో తెలియదు. అన్నవరం వైపునయినా వెళ్ళిఉండవచ్చు. వన్-వే-ట్రాఫిక్ రోడ్ అని వేసారు. అక్కడ సరిగా లేకపోవడంవల్ల కొన్ని బండ్లు తెబ్బ తిని ప్రభుత్వ ముపై కేసులు కూడా వేసారు. మీ రోడ్డు వల్ల మా మోటార్స్‌కు నష్టం వచ్చిం దని. ఇటువంటివాటికి ప్రాముఖ్యత ఇవ్వాలి. పిఠాపురంలో కిర్లంపూడి చక్కెర ఫాక్టరీ ఉంది. దానిని మేనేజిమెంటు మూసివేయడం వల్ల రైతులకు వర్కర్లకు కూడా అన్యాయం జరిగింది. దీనిని లేబర్ చేస్తామనిఅంగీకరించారు. కాని ఇంతవరకు ఏ విధమైన పరిష్కార మార్గం దొరకలేదు. వెంటనే అందుకు కావల సింది చేయాలి. ప్రజలు మనం చేసే పనులవల్ల సంతోషపడాలి. అందరము, ప్రతిపక్షంవారితో సహా, ప్రజలకు సేవ చేయడానికి ఉన్నవారమే కాని మరొకటి కాదు. ఉద్యోగులు కూడా ప్రజల సేవకై ఉన్నవారమే కాని మరొకటి కాదు. ఇటువంటి భావం అందరిలో వ్యాప్తం కావాలి. డ్యూటీ చేస్తున్నాం అనేరీతిగా ఉండాలి. సోమరితనం పనికిరాదు. సోమరి భోజనం కూడా చేయకూడదని ధర్మశాస్త్రం చెబుతోంది. ఇంకలో కొంత ఆహం పైలుదేరుతోంది. నేను చదువుకున్న వాణ్ణి, శాసన సభ్యుడు నిశానీదారు, అతనిదేమిపుంది, నేను ఐ.ఏ.ఎస్. ణానం—ఇటువంటి భావాలు వస్తున్నాయి. నేను చెప్పేది ఆధ్యాత్మికంగా ఆలోచనచేయి. నాయనా అని. పెద్ద చదువు నీవు చదువుకోవచ్చుమ, నేను చెప్పే మాట మంచిదో చెడ్డదో వచ్చీరాని భాషలో నేను చెప్పేది నీవు వినడానికి ఓపిక లేకపోతే నీవు చదివిన చదువు ఏమి చదువు అని అంటాను. చదువులోని రహస్యం తెలియలేదు అంటాను. ప్రజలకు సేవ చేయాలన్నప్పుడు న్యాయం చేయాలనే సంకల్పం కావాలి. విమర్శలు చేయడం వారికి, వినడం మనకు అలవాటైపోయింది. మనకు ప్రజలలో మంచి పేరేవుంది, చెడ్డ పేరు లేదు. సాహ్యాధారాలతో ఎదుర్కొడానికి సిద్ధంగా ఉన్నాం. ఓకచోట హరిజనుమ ప్రోత్సహించేది వారే. మరొకచోట వేరొక విధంగా సలహా చెబుతారు. ఒక ప్రక్క పదవి కావాలంటారు, మరొకప్రక్క నమ్మో చేయమంటారు. ఇదేమి పద్ధతో తెలియదు. ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా చిన్న చిన్న సదుపాయాలు కలిగించాలి. చేసేత పని వారి పరిస్థితి చాలా ఇబ్బందిగావుంది. వారు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. వీటిని మనం పరిష్కరించవలసి వుంది. ఉద్యోగులు, ప్రతిపక్షం వారు, ప్రభుత్వం అందరూకలిసి ఆత్మాభిమానం అడ్డం రాకుండా దేశాభివృద్ధికి కృషిచేయాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. జై హింద్.

12-10 p m.

శ్రీ జి కోటయ్య (చీరాల) :—అధ్యక్ష. ఈ నాడుసభలో మన ఆర్థిక శాఖ మాత్యులు గారు ప్రవేశపెట్టినటువంటి ఎప్రొప్రియేషను బిల్లును గురించి నేను బలపరుస్తూ మాట్లాడుతున్నాను. గత ఆరు సంవత్సరములుగా ఈ సభలో మనం కూర్చుంటూ ఉన్నాము. వేల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రంయొక్క అభివృద్ధి కొరకు ఖర్చు పెడుతూ ఉన్నాము. అనేక రంగాలలో వ్యవసాయము ఎలక్ట్రిసిటీ, నీటి పారుదల పశు పోషణ, పాడి పరిశ్రమ వగైరా వగైరా మార్గాలలో ఈ రాష్ట్రం అభివృద్ధిమార్గంలో పయనించి పోతూఉంది. కొంతమందిసభ్యులు జరగవలసినంత అభివృద్ధి జరగడంలేదు అని అంటూ ఉన్నారు. కాని ఈ మెమకబడినటువంటి రాష్ట్రంగాని తరువాత ఒక ప్లానుమీద వెళ్ళేప్పుడుగాని ఆ రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే కొంత కాలం పడుతుంది. మన రాష్ట్రంలో ఇంతవరకు అనేక ప్రాంతాలు ప్రయాణం చేసి ఎక్కడ ఏమేమి జరుగుతూ ఉందో నేను గమనించాను. అరకు లోయనుండి అనంతపురం వరకు మచిలీపట్టణంనుంచి మహబూబ్‌నగరు వరకు ఇంకా అనేక ప్రాంతాలలో ఏమి జరుగుతోందో మన రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతూ ఉందో నేను ఒక గేయములో వ్రాశాను. ఆ గేయము చదివి వినిపిస్తాను. తరువాత ఇది ఈ బడ్జెట్ సమావేశము సభ్యులకు ఆఖరి సమావేశమని నేను భావిస్తున్నాను. ఆ సందర్భములో ఇక్కడ ఉన్నటువంటి సభ్యులకు నా హృదయపూర్వక నమస్కారములు తెలియజేయడానికి ఇంకో గేయము వ్రాశాను. ఈ రెండూ చదివి వినిపిస్తాను.

పయనించె పయనించె
పయనించె ఆంధ్ర
ప్రగతిపథమున ఆంధ్ర
పయనించి పోతోంది
వేంగళరాయుని
సారథ్యమందు.

....

కృష్ణవేణమ్మకు
గోదావరమ్మకు
ఆనకట్టలు కట్టి
నీటినటకాయించి
బీడు భూముల్లోకి
వీరు పారించి
వల్లె పట్టులనెల్ల
పచ్చ పచ్చగ జేసి
బంగారు పంటలకై
గుర్తింపజేసి

పయనించె పయనించె
పయనించె ఆంధ్ర
ప్రగతిపథమున ఆంధ్ర
పయనించిపోతోంది
వేంగళరాయుని
సారధ్యమందు.

ధర్మలు ప్లేషనులు
ఘనముగా కట్టించి
జలపాతములచద్ద
యంత్రాలు పెట్టించి
దైదీప్యమానముగ
విద్యుత్తు పుట్టించి
గ్రామ గ్రామాలలో
దీపాలు వెలిగించి
భూమిలో రిగ్గులను
బాగుగా దింపి
పాతాళజలముల
పైకి తొక్కివిచ్చి
త్రాగుటకు పీటివి
విరివిగా అందించి
పయనించె పయనించె
పయనించె ఆంధ్ర
ప్రగతి పథమున ఆంధ్ర
పయనించి పోతోంది
పయనించి పోతోంది
వేంగళరాయుని
సారధ్యమందు.

గమలను త్రవ్వించి
ఖనిజముల తీసి
జాతి సౌఖ్యము కొరకు
వాటిమపయోగించి
అన్ని రాష్ట్రాలలో
పయనించె పయనించె
పయనించె ఆంధ్ర
ప్రగతి పథమున ఆంధ్ర
పయనించిపోతోంది
వేంగళరాయుని
సారధ్యమందు.

వైద్యశాలలు ఎన్నో
విరివిగా పెట్టించి
రోగులకు పడకలను
క్రమముగా పెంచి
ప్రజలకవసరమైన
మందులను పంచుతూ
పయనించె పయనించె
పయనించె ఆంధ్ర
ప్రగతిపథమున ఆంధ్ర
పయనించి పోతోంది
వేంగళరాయుని
సారధ్యమందు

శ్రమజీవులై నట్టి
చేనెత ప్రజల
జీవిత బాటలో
జ్యోతులను వెలిగింప
చేనేత బట్టతో
చేసిన దుస్తులను
దేశ దేశాలకు
విమానాలలో పంపి
ఎల్లవేళలయందు
వృత్తి కలిగింప
ఎన్నెన్నో పథకములు
వెదకుచూ నేడు
పయనించె పయనించె
వయనించె ఆంధ్ర
ప్రగతి పథమున ఆంధ్ర
వయనించి పోతోంది
వేంగళరాయుని
సారధ్యమందు.
భూమిలో రిగ్గులను
బాగుగా దింపి
పాతాళ జలముల
పైకి తోడ్కొనివచ్చి
త్రాగుటకు పీటిని
విరివిగా అందించి
వయనించె పయనించె

పయనించె ఆంధ్ర
ప్రగతి పథమున ఆంధ్ర
పయనించి పోతోంది
వేంగళరాయుని
సారధ్యమందు

గనులను త్రవ్వించి
ఖనిజముల తీసి
జాతి సౌఖ్యము కొరకు
వాటినుపయోగించి
అన్ని రాష్ట్రాలలో

మిన్నయని ఆంధ్ర
అందరూ పొగడంగ
ఆనందమొప్పంగ
పయనించె పయనించె
పయనించె ఆంధ్ర
ప్రగతి పథమున ఆంధ్ర
పయనించి పోతోంది
వేంగళరాయుని
సారధ్యమందు

అధ్యక్ష, ఈ సభ్యులకు నా హృదయపూర్వక నమస్కారములు తెలియజేయడానికి

ఓ అధ్యక్ష, — నా
వందనములు మీకివే
వచ్చే ఏడాదికి
బడ్జెట్ సభలో
ఇప్పుడున్న మనమంతా
వుంటామో వుండమో

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఆ అనుమానం ఎందుకు వచ్చింది మీకు ?

శ్రీ జి. కోటయ్య :—అవతల జనతా పార్టీ ఉంది సర్. వాళ్ళు బ్రహ్మాండంగా మన మీదికి యుద్ధానికి వస్తూ ఉన్నారు.

ఆలకింపుము మన్న
అధ్యక్ష మహోశయా
గడిచె ఆరు వసంతాలు
గడిచె ఆరు గ్రీష్మాలు
ఫైళ్ — ఫైరవములతో

తళ - తళా మెరపులతో
వర్షించే శ్రావణాలు
గడచిపోయె ఆరు
ఈ రీతిగ అధ్యక్ష,

కాలచక్రగతులలో
గడచిపోయె ఆరేండ్లు
ఎండగాని, వానగాని
వణికించే చలిగాని
ఉదయం ఎనిమిదిన్నరకు
మనమంతా యీ సభలో
ముచ్చటగా కూర్చొని
ఎన్నెన్నో విషయాలను
క్షుణ్ణంగా చర్చించాం.

హెచ్చుస్థాయి చర్చల్లో
ఒకరినొకరు మాటలెన్నో
విసురుకున్నా తీవ్రముగా
చర్చముగిసి చల్లబడగ
మళ్ళీ మనమంతా
సోదరభావముతో
మెలిగినాము యీ సభలో

ఈ సభలో ఉన్న మీరు
ఎల్లరు మరియొకసారి
ఎన్నికల్లో గెలుపొంది
మళ్ళీ బడ్జెట్ సభలో
మనమంతా కలియువరకు
ఈ సభలో వున్న మీ
అందరికి నా వందనాలు
విజయము మీకగుగాక
తిరిగి మీరు యీ సభకు
తప్పక వచ్చెదరు గాక.

— — — — —

శ్రీ జి. వి. ఆంజనేయ శర్మ (పత్తెనపల్లి) :—అధ్యక్ష, అప్రాప్రియేషన్ బిల్లును బలపరిచే సందర్భంలో కొన్ని సూచనలు చేయాలని నేను అనుకుంటాను. ఈ బడ్జెటింగు విషయంలో ఏనాడో బ్రిటిష్ గవర్నమెంటు ప్రవేశపెట్టినటువంటి పద్ధతులే మనం గ్రుడ్డిగా అనుసరిస్తున్నందువలన చాల సంకటము అయినటువంటి పరిస్థితులు వస్తున్నాయి. ఈ మార్చి 31 నుంచి ఎప్రిల్ 1 వరకు ఫైనాన్షియల్ ఇయర్ అవి

టటుంవటి సూత్రం అది ఏమీవేదయు క్తమూకాదు వైతిలి పరమూ కాదు. ఇది ఎందుకు పెట్టారో తెలియదు. కాని వాస్తవంగా ఆలోచించుకుంటే ఏమ్యవల్ వర్కింగ్ సీజనుకి ఈ ఏమ్యవల్ ఫైనాన్షియల్ ఇయర్‌కి సంబంధం లేదు. ఇది కమక మపం దృష్టిలో పెట్టుకుంటే ఇది ఎక్కువగా జరగడానికి వీలులేదు కనుక 1 ఆగష్టు మంచి 31 జూలై వై నాన్షియల్ యియర్ గా మార్చుకుంటే అవేక కాలలో వాళ్ళు సక్రమంగా లాభాన్ని అవుతున్న ఎమవుంట్ను లాభాన్ని కాకుండా ఖర్చు పెట్టి చూపి చేయడానికి అవకాశం వుంటుంది. సప్లి మెంటరీ బడ్జెటు అనవసరం అవుతారు కాబట్టి వై నాన్షియల్ యియర్ మార్చమని నేను ఒక సూచన చేస్తున్నాను. అదీ గాక ఆ బ్రిటిష్ వాళ్ళు పెట్టిన పద్ధతులు మన ఎలాకేషను జరిగిన తరువాత యే డిపార్ట్ మెంటుకి ఆ డిపార్టుమెంటుకి మళ్ళీ ప్రతిచిన్న పనికి కుర్చీకొనుక్కోడానికి వై నాన్సు డిపార్టుమెంటు కన్‌కరెన్సు అవసరంయేమిటి ? యితర డిపార్టుమెంట్లు అంతమాత్రం బాధ్యతకలవి కావా? ఏ డిపార్టుమెంటుకి ఎలాట్ చేసిన ఎమవుంట్స్ ఆ డిపార్టుమెంటు శాంతను చేసుకునే అధికారం ఆ డిపార్టుమెంటు పెక్రటరీకి ఉండి ఉండకూడదా ? మళ్ళీ వై నాన్సు డిపార్టుమెంటు కన్‌కరెన్సు ఎందుకు ? ఇది అనవసరమయినపద్ధతి కనుక యీ పద్ధతిని మార్పు చేయాలి అని సూచన చేస్తున్నాను. ఈ 5 సంవత్సరములలో ఈ 72-77లో మన రాష్ట్రం కొంతవరకు పురోగతి చెందింది అని అనుకోవచ్చు. రాష్ట్రం యొక్క మొత్తం ఆదాయం దాదాపు సంవత్సరానికి ఒక మూడు కోట్లు చొప్పున పెరిగింది. మరి ఆదే విధంగా తలకు సగటు ఆదాయం కూడా ఒక 50 రూపాయలు మాత్రం పెరిగింది. సంవత్సరానికి 10 రూపాయల చొప్పున యిది పెరిగింది. సంవత్సరానికి 100 కోట్లు రూపాయలు చొప్పున రాష్ట్రం యొక్క మొత్తం ఆదాయం పెరిగింది. యిది తృప్తికరం అయింది అయినప్పటికీ ఇంతకన్నా చాల కృషి చేయవలసిన అవసరం ఉంటుంది అనే విషయం మనమందరమూ ఆమోదిస్తున్నాము. దానికి అవసరమైన ప్రయత్నాలు రేపు రాబోయే కొత్త ఎసంబ్లీ చేస్తుంది అనే ఆశాభావం మనం వెలిబుచ్చుకోవచ్చు ఈ ప్రత్యేక సందర్భంలో మొన్న ఒక అవాంఛనీయ సంఘటన జరిగిన సందర్భంలో ఈ జూనియర్ డాక్టర్స్ యొక్క సమస్య విషయంలో కొంతమంది మాట్లాడుతూ చర్చిస్తూ ఉంటే నాకు ముఖ్యంగా అర్థము అయినటువంటి విషయం ఏమిటి అంటే ఈ జూనియర్ డాక్టర్స్‌వి గవర్నమెంటు ఆఫ్ ఇండియా మెయిన్‌టెనెన్స్ చేసేటటువంటి సెంటర్స్‌లో ఉన్న జూనియర్ డాక్టర్స్‌కు స్టేటులో ఉన్నటువంటి ఇన్స్‌టిట్యూషన్స్ మెంటెయిన్ చేస్తున్నటు వంటి జూనియర్ డాక్టర్స్‌కి ఒక పెద్ద తేడా వుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో వాళ్ళకు ఒక కాంటు తేయాలు చేసారు. ఈ కాంటుతో ఈ జూనియర్ డాక్టర్ ట్రైనింగు పీరియడ్‌లో ప్రపంచ ప్రోత్సాహం చేయకపోవడం అది ఒక కండిషన్స్ పెడుతూ ఉంటారు. అట్లాగే యితర స్టేట్స్‌లో అటువంటి కండిషన్ పెట్టడం లేదు. ఇది ఒక గొప్ప తేడా. కాంట్రాక్టులను మొన్న మంత్రిగారు స్టేటుమెంటులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వాళ్ళకి ఇవ్వవద్దు అని చెప్పడం జరిగింది. యితర స్టేట్స్‌లో మనకన్నా తక్కువ ఇస్తున్నారు. కాబట్టి చేస్తున్న అన్యాయం ఏమిటి అనేటటువంటి భావము ఉంది ప్రస్ఫుటంగా కనిపిస్తూ

ఉంది. ఆ సందర్భంలో నేను వారికి మనవి చేసేది ఏమిటంటే గవర్న మెంటాఫ్ ఇండియా వాళ్ళు ఎక్కువ డబ్బు ఇచ్చినందువల్ల అటువంటి ఖాండు తీసుకుంటున్నారు వారి దగ్గర. స్టేటు గవర్న మెంటు వారు అంత తక్కువ సొమ్ము ఇవ్వకుండా పర్చియేటు ప్రాక్టిసు చేయకూడదు అనే నిషేధాన్ని వారు పెట్టడం లేదు. కాబట్టి మనం ఆ పద్ధతి అన్నా అవలంభిద్దాము. లేక ఈ పద్ధతి అయినా అవలంభిద్దాము. వీటో ఒక పద్ధతి మీద మనం సబబుగా వ్యవహరించడంలేదు అని వారికి సూచన చేస్తున్నాము. ఈ సూచనమ దృష్టిలో పెట్టుకొని వారి సమస్యను పరిష్కారం చేసేందుకు ప్రయత్నం చేయాలని నా కోరిక. ఇదిగాక ఎంప్లాయీస్‌కు స్టేటు ఇన్‌మారెన్సు కార్పొరేషన్. హాస్పటల్స్ ఉన్నాయి. ఇ. ఎస్. ఐ. హాస్పటల్స్ అంటారు. వారి నిర్వహణలో ద్వంద ప్రభుత్వం ఉంది. హెల్తు అండ్ పబ్లికు మెడికల్ డిపార్టుమెంటువారూ అధికారం చెలాయిస్తారు, లేబరు డిపార్టుమెంటువారూ చెలాయిస్తారు. న్యాయంగా వారు ఇద్దరూ అధికారం చెలాయించడానికి ఏమీ లేదు, అది గవర్న మెంటాఫ్ ఇండియా స్కీము. ఇటు వర్కర్స్ డబ్బు అటు మేనేజిమెంటు డబ్బు కేవలం వర్కర్స్ యొక్క ఆరోగ్య రక్షణార్థము ఆ స్కీము ఏర్పాటు చేసిన పెత్తనం చేయడం వారు. ఈ పెత్తనం ఆనేటటువంటిది చాల అసంతృప్తికరంగా సాగిస్తున్నది అని చెప్పడానికి నాకు ఏమి సందేహం లేదు. గుణదలలో ఒక ఇ. ఎస్. ఐ. హాస్పటలు ఉంది, ఆ హాస్పటలులో పరిస్థితులు చాల ఘోరకలిగా వున్నాయి. మొన్న మే 14 వ తారీకున ఒక ప్యారీ కంపెనీలో ఉన్న వర్కరుని చేర్చినప్పుడు ఆ సూపరింటెండెంటు నిర్లక్ష్యత వల్ల—పత్రికలలో కూడా చాల గందరగోళము అయింది—ఆ మనిషి చచ్చిపోవడం జరిగింది. అనేక మెమోరాండా ప్రభుత్వానికి పంపించారు. మరి ఆ సూపరింటెండెంటు మీద ఏమి చర్య తీసుకున్నారో కొన్ని ఏళ్ళ తరబడి తిష్ట వేసుకుని కూర్చుని మరి ఇంత గందరగోళ పరిస్థితిలో ఉంది. వారు యేమి చేస్తున్నారో మనకు తెలియదు. కాబట్టి ఈ కన్సర్నెడ్ లేబరు డిపార్టుమెంటు మెడికల్ డిపార్టుమెంటు మినిష్టర్సు ఇద్దరూ కూడా దీని విషయంలో విచారణ చేసి
1-20 p.m. తగినటువంటి శిక్ష సూపరింటెండెంటుకి ఇచ్చే ఏర్పాటు చేయవలెనని నేను కోరుతున్నాను.

ఇది ఈ అసెంబ్లీ సమావేశము మైములోనే జరిగింది. ఈ నాడు ప్రతిక్ష పిబ్బంది వమ్మె చేశారు. ఇది 7వ క్లాసిఫికేషన్‌కి చెందినప్పటికి దానికి సంబంధించిన శీతభత్యాలను కార్మికులకు యిప్పించడములో ప్రభుత్వము విఫలమైనది. దాని కోపము కార్మికులు కాంతియుతంగా సమ్మె చేస్తే మేనేజిమెంటు ఎంక్వయిరీ పేరుతో 32 మందిని సస్పెన్షన్‌లో పెట్టడం జరిగింది. దీనిలో ఆడవారు కూడ వున్నారు. ప్రభుత్వము ఏమీ చర్యలు తీసుకొనలేదు. ప్రభుత్వ సహకారము లేకుండా దిన పత్రికలు నడవడానికి అవకాశము లేదు. చట్టాలు విషయము తరువాత. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ ఆక్టు క్రింద ట్రిబ్యునల్‌కి రిఫర్ చేస్తారనుకోండి. ప్రభుత్వానికి అధికారాలు వున్నాయి. ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని అన్యాయము జరుగుతున్న కార్మికులకు న్యాయాన్ని కలుగచేయాలని మనవి చేస్తున్నాను. లేబరు డిపారుమెంటు ఆలోకేషన్

తక్కువగా వుంది. రాష్ట్రము మొత్తము మీద కోటిన్నర కార్మికులకు సంబంధించి వారికి సంతృప్తికరంగా పారిశ్రామిక సంబంధాలు నెలకొల్పవలసిన అవసరం దృష్ట్యా ఇప్పుడు చేస్తున్న కేటాయింపు చాల తక్కువని చెప్పాలి. హమాలీలు, మోటా కూలీల విషయములో ఆక్షనుపాసు చేశాము. 3 ప్రాంతాలకు 3 బోర్డులను ఏర్పాటు చేయాలని వుంది. ఎలాకేషన్స్ లేకపోవుటవల్ల ఒక్కటే బోర్డు వుంది. పుల్ టైమ్ సెక్రటరీ లేడు. మనము చట్టమును పాసు చేసినా వారికి ఏవిధమైన ఫలితము కలుగ లేదు. చట్టము చట్టముగానే మిగిలిపోయింది. ఏమీ అమలు కాలేదు. అనేకపార్లు యిక్కడ మనవి చేశాము. లేబరు డిపార్టుమెంటు ఎలాకేషన్స్ చాలా తక్కువగా వున్నాయి. ఆ డిపార్టుమెంటులో స్ట్రెంత్ లేదు. అప్రాప్రియేషన్ బిల్లు సందర్భములో అయినా ఈ డిపార్టుమెంటు పటిష్టపరిచేయడానికి పీల్చైన పరిస్థితులను కల్పించవలసినదిగా కోరుతున్నాను. మన రాష్ట్రములో ఒకే వేజ్ బోర్డు పొగాకు పరిశ్రమలో వున్న కార్మికులకు వున్నది. అది యూనానిమసుగా సిఫార్సులు చేసింది. ఆ వేజ్ బోర్డు పీరియడ్ అయిపోవడమువల్ల ఆ వేజ్ బోర్డు రికమెండేషన్స్‌ని అమలు చేయడానికి మేనేజిమెంటు నిరాకరిస్తున్నది. వీటికి చట్టరూపము లేకపోవుటవల్ల ఆ కంపెనీమీద చర్య తీసుకొనడానికి అవకాశము లేకపోయింది. వేజ్ బోర్డు రికమెండేషన్స్ యూనానిమసుగా వున్నపుడు వాటిని చట్ట రూపములో పెట్టాలని అన్నారు. ఈ విషయములో తగిన చర్య తీసుకుని వేజ్ బోర్డు రికమెండేషన్స్‌ని చట్ట రూపములో పెడితే లక్ష పైగా వున్న పొగాకు కార్మికులలో వున్న ఆశాంతి తొలగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారిచ్చిన సమాధానము తరువాత ఒక విషయాన్ని స్పష్టము చేయవలసి వుంటుంది. అప్రాప్రియేషన్ బిల్లు సందర్భములో ద్రవ్య వినియోగానికి సంబంధించిన అన్ని పద్దులను మనము ఆమోదిస్తున్న సందర్భములో ఈ విషయము చెప్పక తప్పదు. ఎలక్షన్సులో మాకు మెజారిటీ వచ్చింది కాబట్టి, మా మెజారిటీ ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి వీలులేదని అన్నారు. ఇక్కడ మెజారిటీ మైనారిటీ సమస్య కాదు. ఈ ప్రభుత్వము మీద అవినీతి, ఆశ్రిత పక్షపాతము, ప్రలించగొండితనము, పదవీ దుర్వినియోగము, ఆఎమర్జన్సీలోని దుర్మార్గాలు, 850 మంది హత్యలు ఆవన్నీ ఆరోపణలు వున్నాయి. ఈ హత్యా నేరాలు రుజువు కాకుండా వుండడానికి ప్రయత్నాలు చేస్తున్నారని పోలీసు డిమాండు సమయంలో చెప్పాను. ముఖ్యమైన రికార్డులు ధ్వంసం చేస్తున్నారని చెప్పాను, సాక్ష్యము విచ్ఛిన్నము చేయడానికి ప్రయత్నము చేస్తున్నారని. సాక్ష్యము వారివైపు తెచ్చుకొనడానికి వత్తిడి చేస్తున్నారని, శివశంకర్ గారిని నియమించడము చాల అక్రమమని చెప్పాము. ఇంత కారము స్టేట్ ఎక్స్‌చెకరునుంచి భరించడానికి వీలులేదని చెప్పాము. వీటన్నింటి దృష్ట్యా ఈ ప్రభుత్వము అధికారములో కొనసాగడానికి నైతిక హక్కు కల్గి వుండలేదు అని చెప్పాము, ఈ ప్రభుత్వము తనంత తాను తొలగని పక్షములో డిస్మిస్ చేయవలసి వుంటుందనిచెప్పాము. ఈ నెల 8వ తారీఖున గౌరవ గవర్నరుగారి దగ్గరకుపోర హక్కుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ప్రజాప్రదర్శన జరగబోతున్నది. ఈ ప్రభుత్వము పైన పైశాచికం చేసే కేసు వుంది. అవినీతి ఆరోపణలు విచారించడానికి వేరే

కమిటి వుంది. హత్యలను విచారించడానికి భార్గవా కమిటీ ఉంది. ఒక ఉద్యోగిపైన ఆరోపణలు వస్తే సస్పెండు చేస్తాము ఆ సూత్రము వీరికి మాత్రము ఎందుకు వర్తించదు ? ఈ ప్రభుత్వము అధికారములో ఉండడానికి నైతిక హక్కును కోల్పోయిందని ఇప్పటికి నా డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తున్నాను. అందువల్ల ఈ ప్రభుత్వాన్ని డిస్‌మిస్ చేయవలసిన అవసరము వుంది. ఏ మాత్రము ఆలస్యము చేయకూడదు. ఓరియంటల్ మానుస్క్రిప్టు లైబ్రరీ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అనేది ఒకటి వుంది. ఇది 1969 వరకు పురావస్తుశాఖలో భాగంగా వుండేది. తాళపత్ర గ్రంథ సేకరణ జరుగుతూ వుండేది. 1969లో వేరయిపోయింది. పురావస్తుశాఖక్రింద వున్నప్పుడు జాయింట్ డైరెక్టరుగా వున్న వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు ఎప్పుడైతే దీనిని వేరుచేశారో అప్పటి నుంచి దీనికి డైరెక్టరు అయినారు. వడ్లమూడి గోపాలకృష్ణయ్య అది వారి పుట్టి పేరు. వాఙ్మయ మహోధ్యక్ష కళాప్రపూర్ణ, డాక్టరు వీరి బిరుదములు. కేవలము ఏదో తాళపత్ర గ్రంథాల్లు సేకరించడమే కాకుండా పిహెచ్.డి. కోర్సులను అధ్యయనము చేసే కేంద్రముగా కూడ దీనిని అభివృద్ధి చేశామని, సద్వినియోగము చేసుకోవాలని కూకు యిచ్చిన నోట్‌లో చెప్పారు. ఇది చాల ఉన్నత సంస్థ. గొప్ప సంస్థ. వాకు వున్న శక్తినిబట్టి దీనిని అధ్యయనముచేస్తే కలిగిన అభిప్రాయము ఏమంటే ఆది వట్టి వ్యభిచారగృహము క్రింద తయారైనది. లతల రూపాయలు తినివేసే కేంద్రము క్రింద తయారైంది. అక్రమ ఉద్యోగాలకు పుట్టిల్లు అయినది. ప్రభుత్వాన్ని, ప్రజలను మోసగించే సంస్థ అయివది. ఆమ్మాయ్యకులైన, అభాగ్యులైన జి. వెంకటసుబ్బమ్మ హత్యకు బాధ్యతను కళాప్రపూర్ణ గోపాలకృష్ణయ్యగారు వహించారు అని నేను బహిరంగముగా ఆరోపణ చేస్తున్నాను. ప్రత్యక్షమైన సాక్ష్యాధారాలు నా దగ్గరవున్నాయి. ఈ సందర్భములో నాకు ఒక విషయము గుర్తు వస్తున్నది. ఆడదానిని, అర్థాన్ని చూసేటప్పటికి బ్రహ్మకైనా పుట్టు రిస్మ తెగుళ్ళు అన్నట్లు చెప్పేవన్నీ వేదాంతాలు, దూరేవి అన్ని దొమ్మరి గుడిసెలు అనే సామెత గోపాలకృష్ణయ్యగారికి వర్తిస్తుంది. నా దగ్గర ఫోటోస్టట్ కాపీలుకూడా వున్నాయి. గోపాలకృష్ణయ్య గారు జి. వెంకటసుబ్బమ్మ అనే సంస్కృత లెక్చరరుకు మణి అని ముద్దుపేరు పెట్టుకున్నారు. ఆమెకు వ్రాసిన లేఖలు చూస్తే ఆయన జీవితమంతా బయట పడుతుంది. ఆమెకు వచ్చే డబ్బు అంతా ఈయనకు జమ కట్టాలని అంటారు. తాను డబ్బు సంపాదించుకోడానికి ఏ విధంగా పాదపూజలు సన్మానాలు చేయాలి, ఎవరెవరిని ఎట్లా బుజ్జగించాలి ఇటువంటి విషయాలన్నీ తానే డిక్టేట్ చేస్తున్నారు. పాదపూజ అనేటప్పటికి ఏదో ఒకరి చేరు పేయడము కంచె పండిత మండలి అంచె కాగుంటుంది. తలో రెండు పువ్వులు వేయవచ్చును. పాదపూజ అంచె పాదాలవరకు పువ్వులతో కప్పాలనీ, చి తులాల ఇంగారముతో అయితే ఎక్కువ పువ్వులు రావేమో అని 4 తులాలతో అయితే ఎక్కువ పువ్వులు వస్తాయని, వేదిక అలంకరణ వుండాలని, ద్వారం కట్టాలని ఇట్లా వున్నాయి.

12-30 p.m (Mr. Speaker in the Chair)

వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారికి సన్మానం అని ఆ ద్వారమునైన వుండాలి. సన్మానపత్రాన్ని సూర్యనారాయణ చేత చదివించాలి, వారే నవారు చదవడానికి

దొరకకపోతే నీవే చదువాలి, అంత దూరదృష్టితో అన్ని పగడ్బందిగా ఏర్పాట్లు చేయాలి, యీ నెలాఖరుకు నీకు తాళపత్ర గ్రంథాల క్రింది పైకం 6 వేలు నీ చేతికి వస్తుంది, నీవు ఆ పైకం యేమీ పంపవద్దు, ఏప్రిలు 25వ తేదీన సన్మానసభలో నా పేరు మీద డ్రాప్టు చెక్ తయారుచేసి యిస్తే సమంజసముగా వుంటుంది, ఆది నీవు యిచ్చినట్లు ప్రకటించవద్దు, ఆహ్వానసంఘం తరపున యిచ్చినట్లు ప్రకటించాలి, యింకా తలా యింత కలుపుకొని మొత్తం పదివేలు అంచనావేసి ఆ పదివేలు యిస్తే చాలా యిబ్బందుల్లోనుండి బయటపడతాను, దూరదృష్టితో ఆలోచించి చేయాలని చెబుతున్నాను, అంతేగాకుండా, విశ్వకళాపరిషత్తువారు కళాప్రపూర్ణ యిస్యూ చేసినప్పటి ప్రఖ్యాత ప్రసంగములోని వుద్యోగులకు సంబంధించిన పేరాలను తొలగించి మిగతాది యథాతథంగా వుండాలి, తనకు ఏవిధంగా సన్మాన పత్రం వుండాలో చెబుతున్నాడు, కళాప్రపూర్ణ విరుదం—

(ఇంటరప్షన్)

Sri Kaza Ramanatham :—Point of order, Sir. According to Rules if any allegation is made against the third person who is not in the House, the Speaker's permission must be obtained. అపలు ఆయన చదువుతున్నటువంటి లెటరు ఆశెంటినిటి గురించి ఎవరు నిర్ణయం చేశారు ?

Sri V. Palavelli :—How can he rely on those letters.

శ్రీ యం. ఓంకార్ :—అన్నీ ప్రామాణికంగా ఫోటోస్టేట్ కాపీస్ వున్నవి, నిన్న మాకు నోటు యిచ్చారు. దాదాపు పది పేజీలు, యీ నోటులో టరియంటలు మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీ అండ్ రీసర్చ్ యినిస్టిట్యూట్ గురించి వుంది, పి.హెచ్.డి డిగ్రీ కోర్సు అధ్యయనం చేయడానికి ఏర్పాటు అయిందన్నారు, గొప్ప సంస్థ. దీని డైరక్టరు వాఙ్మయ అధ్యక్షులు, కళాప్రపూర్ణ డాక్టరు వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు వర్ధిల్లాలని చెప్పారు, ప్రజలు మోసపోతున్నారు, కాబట్టి చెప్పవలసి వుంది.

Mr. Speaker :—On an Appropriation this is not necessary.

శ్రీ యం. ఓంకార్ :—ఎప్రోప్రియేషన్ మీద సర్వం వస్తుంది, మొత్తం బడ్జెట్ అంతా యిందులో వుంది, తీరూంకమ్ యిందులో వుంది.

Mr. Speaker :—You should give notice. You cannot raise it I request you to stop it there and continue your speech.

Sri V. Palavelli :—They are counterfeit letters.

Smt. J. Eswaribai :—So many things are coming in this House Why should you object ?

ఆయన ఏందుకు చెప్పకూడదు?

Mr. Speaker :—You will have other opportunities to mention about it.

శ్రీ యం. ఓంకార్ :—పాయింటు ఏమంటే, మంది అందరిని తీసుకువచ్చి బంగారం తీసుకుపొండి, పాద పూజ చేయండి, గోపాలకృష్ణయ్యగారు దేముడితో సమానము, మూడు కండ్లు వున్నవి, ప్రపంచాన్ని మాయం చేయగలరు, నూరు ఏండ్ల వృద్ధులకు యవ్వనం పుట్టించగలడు, యివి అన్ని యిందులో వున్నవి, ఏమి చేయాలి ? జనమంతా మోసపోతున్నారు, ఇప్పటికి అశాగ్యురాలు సత్తెమ్మ మోసపోయింది, సుగుణ మోసపోయింది, సుబ్బమ్మ చచ్చిపోయింది, నేను ప్రాత పూర్వకంగా యిస్తాను.

(Inturruption)

Sri V. Palavelli (Chodavaram) :—You must expunge sir.

(Several members stood up to speak)

Mr. Speaker :—It does not help us in any way. I will give another occasion where you can speak after giving notice.

శ్రీ యం. ఓంకార్ :—నేను యీ కాగితాలు చదవకుండా సారాంశం చెబుతాను. ఫొటోస్టెట్ కాపీలున్నవి. ప్రభుత్వాధికారులను లోబరచుకున్నారు, అక్రమ పదవులు, కొత్త పదవులు సృష్టిస్తున్నారు, ప్రభుత్వ డబ్బుతో ముఖ్య మంత్రిగారికి అంకితాలు యిస్తున్నారు—

(Interruptions)

Mr Speaker :—Unless you give me an assurance to the effect that you will not refer to those things, then only I will allow you to speak. Don't refer to any outsider.

Sri V. Palavelli :—Kindly expunge that portion sir.

Sri Shafi Ur Rahman :—He will have to leave Assembly. I protest.

Mr. Speaker :—Everything must be within reasonable limits. You speak anything relevent to the debate.

శ్రీ యం. ఓంకార్ :—నేను యీ ఫోటోస్టెట్ కాపీస్ మంత్రిగారికి యిస్తాను, పరిశీలించమని చెబుతున్నాను. పోతే ...

Mr. Speaker :—You will only compel me to cut off the speech. I have great respect for you.

Sri V. Palavelli :—Point of order, Sir.

Mr. Speaker :—No point of order.

Sri V. Palavelli :—If there is no point of order you can cancel. రాల్చుకు వ్యతిరేకంగా సంబంధంలేకుండా మాట్లాడిన అంశాలు వీటిని పరిశీలించి ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నాను.

మిస్టరు స్పీకరు :—ఆల్ రైట్.

శ్రీ యం. ఓంకార్ :—బడ్జెటు ఆఖరు ఆవుతున్న యీ సమయములో 12-40 p. m.
నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ యినిస్టిట్యూట్ పైన ఠరో ఎంక్వయిరీ జరుపాలి, బాధ్యులైన వారిని శిక్షించాలి, తీవ్రమైనటు వంటి ఆరోపణలకు గురి అయినటువంటి డైరక్టర్‌ను బర్తరఫ్ చేయాలి. పోతే జిల్లా గెజిటీర్స్ సంస్థ వుంది, అది ఐరావతము మాదిరిగా వుంది, పని తక్కువ భోజనం ఎక్కువ, చేసేది ఏమీలేదు, దాని విషయమై గంట సేపు ఉపన్యాసము యివ్వడానికి మేటరు వుంది, కుర్రంగా దానిని రద్దు చేసి ఎక్నామిక్ బ్యూరోలో కలిపివేయండి. హోమియోపతి పీట్సు విషయం. ఇంకవరకు బి.పి.సి. చదివిన విద్యార్థులను తీసుకునేవారు, యిప్పుడు యం పి సి విద్యార్థులను తీసుకోవానికి నిర్ణయం చేశారట, వారందరు వచ్చి, యిది గనుక జరిగితే యూనివర్సిటి రికగ్నిషన్ పోతుందని, బయట ఉద్యోగాలు దొరకవని చెబుతున్నారు. థ్యం.పి సి. వైద్యానికి సంబంధించింది గాదు, యింజినీరింగుకు సంబంధించింది. ఆ విషయం మంత్రిగారు పరిశీలన చేయాలి. రాష్ట్రవ్యాపితంగా కార్మికులు పెద్దయెత్తున సమ్మెలు సాగిస్తున్నారు, తమ సమస్యల మీద ఆందోళనలు సాగిస్తున్నారు. స్టాకేజి టీవర్సు ఫెమ్మె చేశారు, వారు ప్రదర్శనలు జరిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం పూనుకోవలసి వుంటుంది. వారి మీద కఠిన కర్కశ చర్యలు అనవసరం. మేనేజ్‌మెంటును బలపరిచే చర్యలు తీసుకోవద్దు. గ్రామసీమలలో అక్షరాది వ్యవసాయ కార్మికులకు యిండ్ల స్థలాలు వెంటనే పంపిణీ చేయాలి. స్కాట్ డిసిషన్ తీసుకుని నిర్ణయం చేసేట్లు చూడాలి. మినిమం వేజెస్ యాక్టును అమలుపరచాలి. హరిజనులు, కోయలు, యిలాంటివారి పైన రోజూ పోలీసుల సహాయంతో భూస్వాములు సాగించే దాడులు, భూస్వాములు స్వయంగా చేసే దాడులు. పోలీసులు స్వయంగా చేసే దాడులు, వీటి అన్నిటిని అరికట్టవలసిన అవసరమందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టరు వి. చక్రధరరావు :—అధ్యక్షా, ఆర్థిక శాఖా మాత్యులు ప్రవేశ పెట్టిన ఎప్రాప్రియేషన్ బిల్లును బలపరుస్తూ కొన్ని మాటలు చేయదలచుకున్నాను. గత సంవత్సరాలలో మన రాష్ట్రము యొక్క ఆర్థిక పరిస్థితి [illegible] ఆర్థిక మంత్రి [illegible] ప్రభుత్వం [illegible] ప్రభుత్వ [illegible] సంపద [illegible] వాళ్ళు [illegible] వుండి [illegible] విద్యార్థులు [illegible] చదువుకుంటున్నారు, [illegible] విద్యార్థులలాగనే [illegible] వాళ్లు [illegible]

పోయి చదువుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. కాబట్టి ఈ మిగులు డబ్బును అక్కడి విద్యా సంస్థలకు వినియోగించుకోడానికి అనుమతించాలి, వేరే సంస్థలకు ఖర్చు పెట్టకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఫారెస్టు డిపార్టుమెంటులో గుత్తదారులకు ఇవ్వకుండా డిపార్టుమెంటే చేస్తున్నది, చాలా చక్కగా జరుగుతున్నది, ఫారెస్టు కంట్రాక్టర్సు వున్నప్పుడు ఎన్నో అవకతవకలు జరిగాయి, ఇప్పుడు ప్రభుత్వం గుర్తించింది గాబట్టి ప్రతి జిల్లాలో అదే పద్ధతిని ప్రవేశపెట్టాలి, అయితే పొయిల కట్టెకు వుపయోగిదచుకునేదాని మీద ఎక్కువ ధర చార్జు చేస్తున్నారు, తక్కువ ధరకు యిస్తే మధ్యతరగతి చిన్న తరగతి ప్రజలకు లాభము చేకూర్చినట్లవుతుంది. ఫారెస్టు కార్పొరేషను దానిని తీసుకొని చేస్తే బాగుంటుంది. కమర్షియల్ టాక్సేస్ మైనార్స్ మినిస్టరు గారు చేపట్టిన తరువాత అవకతవకలు తొలగిపోయినవి, రాబడి పెరుగుతున్నది. నేను కొన్ని సూచనలు చేశాను. మోటారు సైకిల్స్‌కు, కార్లకు, టీ. వి. సెట్సుకు మన రాష్ట్రములో ఎక్కువ టాక్సెస్ వున్నవి, ఆగస్టులో మనకు టి. వి. రాబోతున్నది. కొన్ని రాష్ట్రాలలో చాలా తక్కువ టాక్సు వుంది. ఇక్కడ టాక్సు ఎక్కువ ఉంటే, టి వి సెట్స్ మహారాష్ట్ర, మదరాసు రాష్ట్రాల నుండి మనవారు తెచ్చుకుంటారు. ఆ టాక్స్ వారికే పోతుంది. కొద్దిగా తగ్గిస్తే మన రాష్ట్రానికి ఎక్కువ టాక్స్ వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. నిజామాబాద్ బస్ డిపోలో 120 బస్సులు వున్నవి. అందులో రోజు తిరిగేవి—నిజామాబాద్ టు హైదరాబాద్ 12 ఎక్స్‌ప్రెస్‌లు వున్నవి. అటువంటి సందర్భములో నిజామాబాదులో స్థలం లేదని 10, 12 ఎక్స్‌ప్రెస్ సర్వీసెస్‌ను, నిజామాబాదు నుండి హైదరాబాదుకు నడిచేవి. కామారెడ్డికి చేర్చారు, కామారెడ్డి నుండి నిజామాబాదు 88 మైళ్లు, రోజు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు కామారెడ్డి నుండి నిజామాబాదుకు వచ్చి పోవాలి. రాను పోను 70 మైళ్లు వృధా. దాని గురించి కాల్ ఎటెన్షన్ యిచ్చాను. దానిని స్పీకరు గారు రవాణా మంత్రిగారికి పంపారు. 108 మైళ్లు దూరాన్ని ఎక్స్‌ప్రెస్ చార్జీలు కట్టి 5 గంటలు ప్రయాణం చేస్తున్నారంటే ఎంత శోచనీయమైన యటువంటి విషయమో ఆలోచించండి. అందుకని ఆ బస్సులను నిజామాబాదుకో హైదరాబాదుకో తరలించి ఆ సర్వీసులు వడిచేట్లు చూడాలి. లేకపోతే పాసింజర్సుకు ఇబ్బంది కల్గుతుంది. ఈ 108 మైళ్ళ దూరానికి కామారెడ్డిలో చేంజ్ వుంటుంది. దాని వల్ల అరగంట ఆలస్యం అవుతున్నది. పాసింజర్సుకు ఇబ్బంది కలుగుతున్నది. ఈ విషయాలు ఆలోచించి నిజామాబాదుకో, హైదరాబాదుకో ఈ బస్సును తరలిస్తే బాగుంటుంది. పోతే నిజామాబాదులో చాలా గుండాయిజం పెరిగిపోయింది. దొంగతనాలు ఎక్కువ జరుగుతున్నాయి. వరంగల్‌లో యాంటి గూండా స్క్వాడ్, మరి ట్రాఫిక్ పోలీసు స్టేషను పెట్టారు. అట్లాంటి సదుపాయం నిజామాబాదులో కూడా కల్గిస్తే ప్రజల భయాందోళనలు పోతాయి. దొంగతనాలు తగ్గిపోతాయి. మర్చో విషయం. మేము రాజస్థాన్, గుజరాత్ తిరిగి వచ్చాము, మినరల్ వెల్టుగా ఎన్నో ఫ్యాక్టరీలు వున్నాయి. మధ్యలో మైనింగు కార్పొరేషను ఉంది. మినరల్ బేస్డుగా ఎన్నో ఫ్యాక్టరీస్‌ను మనము కూడా రాజస్థాన్, గుజరాతుల్లాగా మినరల్స్‌ను [illegible]

సైనాన్స్‌ను పెంచుకోడానికి అవకాశముంది. 1960 నుండి 75 వరకు ఈ కార్పొరేషనులో ఒక ఆఫీసియల్ మాడి డైరక్టర్సుగా వున్నాడు. 52 లక్షల నష్టం వచ్చింది. 75 లో నాన్ ఆఫీసియల్ మాడి వచ్చిన తరువాత పది లక్షల లాభం కలిగింది. కార్పొరేషనులో సీనియర్ ఆఫీసరును చైర్మన్‌గా వేసి జూనియర్ ఆఫీసర్స్‌ను డైరెక్టర్సుగా వేస్తే వారు మాట్లాడడానికి అవకాశం వుండదు. సీనియర్ ఆఫీసరు చెప్పినట్లు చేయవలసి వుంటుంది. నాన్ ఆఫీసియల్స్‌ను వేస్తే అభివృద్ధి చేయడానికి వీలుంటుంది. అందుకని ప్రతి కార్పొరేషనులో నాన్ ఆఫీసియల్స్‌ను పెట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Ch. Parasurama Naidu :— Sir, after all the 30 years of administration of the Congress Government and the Government of Independent India had passed. I have to state one thing with all the seriousness that the greatest casualty during all this time is their incredibility of the administration. It is so unfortunate that to-day after so much money being spent, gathered, collected and entrusted what is the average income of the citizen ? What is the standard by which we have to measure ourselves ? It is not criticism, it is not merely for its own sake, I request the Finance Minister and all the other Ministers to have their hand on their heart and have a search and if they satisfy that the people are satisfied with their administration, I will have no answer.

Take for example Civil Supplies, take electricity, take prices, 12-50 p m
hospitals, supply of water, roads, in what branch have you given satisfaction to the people ? You have failed in your duty in all thess fields.

What have you done during these 30 years in the administration? The IAS Officers feel that they are the sons of God and they come from Heaven and they have, therefore, come to rule. There must be some body to check the Collector. They are doing things as they like. We 14 Legislators have given a petition to the Chief Minister and nothing has been done so far.

శ్రీ ఛిం. పెం. రాజు — అధ్యక్షా, ఈ బడ్జెటు సమయంలో అన్ని విషయాలు మాట్లాడడానికి వీలుకాదు. ప్రభుత్వం ఈ 1199 కోట్లు ఈ ప్రభుత్వంలోకి ఎలా తెచ్చామనే విషయాన్ని మాత్రమే ఈ 1199 కోట్లు ప్రజలనుంచి ఎలా సేకరించినట్లయితే బాగుంటుంది. ఈ సందర్భంలో ప్రభుత్వానికి చాలా బాధ్యత ఉంది. ప్రజల పరిస్థితి ఏమైనా బాగుపడిందా ? మధ్య తరగతి వర్గాల పరిస్థితి ఏమైనా బాగుపడిందా ? ఉద్యోగస్తుల పరిస్థితి ఏమైనా బాగుపడిందా ? ఇది మనం ఎప్పుడూ ఆలోచించాలి. ప్రజల పరిస్థితుల్ని మనం యీ విధంగా బాగుచెయ్యటమ్మీద ఆ వర్గాలకు వివరించి చెప్పి ఈ విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాము. ఇరిగేషనులో మన బడ్జెటు రెండు, మూడు కోట్ల రూపాయలు ప్రజలనుంచి రాబట్టాలి. వారి చేతులో ఖర్చుచేయాలి.

బడ్జెట్ పాస్ చేసాము, అయిపోయింది, సమాధానం ఇచ్చాము అని ఉండకూడద
మన దేశంలో 30 సంవత్సరాలనుంచి ప్రజాస్వామిక వ్యవస్థను నడుపుతూ
హౌసులో కూర్చున్నాము అంటే సుస్థిరత, సౌభాగ్యం ఉండేట్లు చూడవలసి
బాధ్యత ఈ పాలక వ్యవస్థమీద ఉంది. అది చేస్తున్నదా ? అది చేసే శక్తి సా
ర్థ్యం దీనికి లేదు. ఎందుకంటే పని వేరే విధానమైపోయి ఉంది. వ్యక్తిగతమై
వర్గపు విధానంలో ఇది ప్రధానమైపోయింది. శాసనసభలో నా పక్షం వైపు చూ
మేము ఎన్ని పాయింట్సు స్కోర్ చేసాము అని చూడవలసిన అవసరం ఉంది.
గెలిచినా, గెలవకపోయినా, మంత్రులకు సంబంధించినంతవరకు మన డిమాండు
అయిపోయాయి, చేసుకున్నాము అని ఉండకూడదు. తరువాత మీరు చేసేది ఏమి
అని అడుగుతున్నాను. వారు అన్ని నియోజకవర్గాలకు వెళ్లి ఆ ప్రజలయొక్క
సమస్యలు తెలుసుకొని న్యాయం, ధర్మం చేయాలని కోరుతున్నాను. కాల
చాలా మారిపోయింది. మన దగ్గరకు ప్రజలయొక్క మనుష్యులు వచ్చారు
స్కూలు టీచర్లు వచ్చారు. వారి కోరికల విషయంలో చాలా అనుకూలంగా
పరిష్కరించవలసి ఉంది. యు.జి.సి స్కేల్సు వారికి అనుమతించారా లేదా అ
విషయం ఈ హౌసుకు చెప్పాలని కోరుతున్నాను. టీచర్లకు 5, 10 సంవత్సరా
పోస్టు గ్రాడ్యుయేట్సు విషయం పరిష్కరించారా అని అడుగుతున్నాను. పరిష్క
రించకపోతే పరిశీలించాలని కోరుతున్నాను. గ్రాడ్యుయేట్ ట్యూటర్సు, డిమాన్
స్ట్రేటర్స్ విషయంలో — వారికి 500 రు.ల నుంచి 900 రు.ల జీతాలు, ఆ పో
ఫిట్సు వర్తించేటట్లు చూసారా అని అడుగుతున్నాను. ఫిజికల్ డైరక్టర్స్‌కు
లై బ్రేరియన్సుకు కూడా వర్తించేటట్లు మీరు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ జన
కూడా ఇక్కడకు వచ్చారు.

Have you regularised the services of all temporary Governmen Servents ? I want an answer from the Chief Minister.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, నూటికి 90 మంది
మెడ్యూల్డు కాస్ట్‌వారు, మెడ్యూల్డు ట్రైబ్సు, ఎకనామికల్లీ బ్యాక్‌వర్డు
క్లాసెస్ వారు పొలాలలో పని చేస్తున్నారు. వారికి 4 మాసాలు మాత్రమే పని
ఉంటున్నది. తరువాత పని ఉండదు. ప్రభుత్వం వారికి పని కల్పించి వేతనాలు
ఇవ్వాలి. లేకపోతే వారికి అనెంప్లాయిమెంటు అలవెన్సు ఇవ్వాలని
కోరుతున్నాను. ఇప్పుడు హరిజనులమీద ఎక్కడో అక్రూనిటీను జరుగుతున్నాయి,
ఇవి అనగారిన అంటే, పెద్ద భూస్వాముల దౌర్జన్యాలు పోవాలి అంటే మీరు
మెడ్యూల్డు కాస్ట్‌వారందరికి తుపాకులు ఇచ్చి ప్రొటెక్షన్ ఇవ్వండి.
వారందరికి తుపాకులు ఇవ్వండి.

శ్రీ జె. వెంగళరావు :—తుపాకులు ఇవ్వలేదు. మీరు మీ
పార్టీని సపోర్టు చేయకుండా ఊరుకోండి, వారు నష్టపోతారు.

Smt. J. Eswari Bai :—I am nothing to do with Janata Party. ఎలక్షన్సు అయిన తరువాత గూండాలమీద వారి కేసులు పెట్టడం, కొట్టడం పెద్ద భూస్వాములు చేస్తున్నారు. వీరు మీరూ ఇద్దరూ

పేఫ్ గార్డు ఇవ్వాలి, పోలీసువారు ఈ పెద్ద భూస్వాములకు మద్దతుగా ఉంటున్నారు. కాబట్టి మీరు వారికి తుపాకులు ఇచ్చి ట్రెయినింగు ఇవ్వండి. కొంతమందివి కాల్చి పారేసారు అంటే అనాడు ఈ దౌర్జన్యం, బాగరుబోతు తనాలు అన్నీ పోతాయి అని చెబుతున్నాను. దానిని గురించి మీరు చేయాలి. 30 సంవత్సరాల నుంచి ఈ ప్రభుత్వం ఉన్నా ఆసుపత్రులలో బెడ్సు సరిగా లేవు. 1-00 p. m.
రూమ్సు లేవు. ఒక్కొక్క డాక్టరు దగ్గిరకు 800 మంది ఆవుట్ పేషెంట్సు వెళుతుంటే వాళ్లను సరిగా ఏమి పరీక్ష చేయగలుగుతాడు ? ఏమి వైద్యం చేయగలుగుతాడు ? ఒక ప్రక్కన డాక్టర్సులో అన్ ఎంప్లాయిమెంటు పెరిగిపోతున్నది. కాబట్టి ఇంకా ఎక్కువగా డాక్టర్సును నియమించాలని కోరుతున్నాను. లంచగొండితనం బాగా పెరిగిపోతున్నది. ముఖ్యంగా పి. డబ్ల్యూ. డి. లోనూ, కమర్షియల్ టేక్సెస్ డిపార్టుమెంటులోనూ, ఎక్సయిజ్ లోనూ, పోలీసు డిపార్టుమెంటులోనూ ఎక్కువగా ఉన్నది. దీనిని సరిచేయాలని మేము కోరుతున్నారు. ఈనాడు ఇన్ని కోట్ల రూపాయలు మీ చేతులలో పెడుతున్నాము. అది పేదప్రజల పైన మనం వేస్తున్న బోక్సును. వాళ్ళు మోయతేని భారం వేస్తున్నాము, పేదలు అన్నమో రాంచంద్రా అంటూ బాధలు పడుతున్నారు. కాబట్టి వారి విషయం కొంచెం ఆలోచించి, వారి కష్టాలు చూడాలని కోరుతున్నాను. దొంగతనాలు పెరిగిపోతున్నాయి. లా అండ్ ఆర్డరు లేదు. పట్టపగలు దర్వాజాలు వగలగొట్టి, ఇళ్ళలో దూరి దోచుకుపోతున్నారు. పోలీసులు ఏమి చేస్తున్నారు ? ఎక్కడ లా అండ్ ఆర్డరు ఉంది? ఇందిరాగాంధి పేరు ఎక్సప్లాయిట్ చేయడానికి ఒక నేండు క్వారీ, మెహబూబ్‌నగర్ జిల్లాలో 90 వేల రూపాయలకు తీసుకొనడానికి సిద్ధంగా ఉన్న దానిని కన్‌సరస్టు మంత్రిగారు 25 వేల రూ. లకు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. పేదవారికి ఇస్తే పరవలేదు, పేద వాళ్లను ముందు పెట్టుకున్న పెద్ద భూస్వాములకు ఇస్తున్నారు. ప్రభుత్వానికి వీటి వల్ల ఎంతో లోస్ వస్తున్నది కాబట్టి ఇలాంటివన్నీ చక్కగా చూడాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, మన బడ్జెటు సెషన్ ముగింపుకు వస్తున్నది ఇప్పుడు సుమారు 12 వందల కోట్ల రూ. లు టెక్సేషన్ నుంచి మంజూరు తీసుకుంటున్నారు. వాకు అయిదుశ్నత సంవత్సరాలు ఈ బడ్జెటు ఇక్కడ మంజూరు చేసినవాటిని కంట్రోలు చేసే పద్ధతుల పైన అనుభవం ఉన్నది కాబట్టి ముందుగా ఒక విషయం చెబుతున్నాను. మేము మంజూరు చేసిన బడ్జెటును ఎక్సెసెస్ గాని, సప్లిమెంటరీస్ గాని ఎందుకు జరుగుతున్నాయో కారణాలు పరిశీలించాలి. బడ్జెటు కంట్రోలు విషయంలో ఏ ఏ మార్పులు. డాగ్రత్తలు తీసుకోవాలో కూడా పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ రికమెండు చేసింది. ఆడిట్ అబ్జక్షన్సు వచ్చినప్పుడు విషయంలో డిపార్టుమెంటు వాళ్ళను పిలవడం గాని, నోటీసు ఇవ్వడంతో కాకి ఎంతో మీద [illegible]
ఇచ్చిన కరుణాకర కమిటీ [illegible]
ఇవ్వడమో జరుగుతున్నది. [illegible]
[illegible] డాగ్రత్తలు [illegible]

లెజిస్లేచరు ఏర్పాటు చేసిన కమిటి కంట్రోలు చేయాలంటే చాలా అబ్బందులు ఉంటాయి. రూరల్ డెవలప్ మెంటు అనేది మనం ఎన్ని గంభీర ఉపన్యాసాలు చేసినా, ఎంఫసెసు పరిశ్రమనుంచి గ్రామాలవైపు పోతున్నామని ఎంత చెప్పినా ల్యాండు రిఫారమ్సు ఇంప్లిమెంటు చేయకుండా రూరల్ డెవలప్ మెంటు అనేది పార్టీ చెప్పినా అది అంతా బోగస్. మనం ఒక బిల్లు పెట్టాము. ఒక చట్టం చేశాము. మంచి ఫలితాలు వచ్చాయి. ఎక్కడ వచ్చాయంటే లెక్కలలో వచ్చాయి. 11 లక్షల ఎకరాల మెట్ట, లక్ష ఎకరాల మాగాణి. కాని ఇవాళ 8 లక్షల ఎకరాల మెట్ట, 50 వేల ఎకరాల మాగాణి కోర్టులలో లిటిగేషనులో ఉంది. రెండు వేల ఎకరాలు ల్యాండు లార్డ్సు వాళ్ళ మనుష్యులచేత ఆక్యుపై చేయించి ఇవి మా స్వాధీనంలో ఉన్నాయని చెప్పి తగాదా పెట్టుకొని కూర్చున్నారు. పంచిందికాక ఇక పంచేది ఏమి మిగిలిందో కొంచెం ఆలోచించారా పైగా పార్టుబెర్ ఫారమెన్సు రేటిపై చేస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. కోర్టు ఎంబోడైన్ అయినాయి. చేంజి వాతావరణం వచ్చిందని చెప్పి ల్యాండు లార్డు ఎంబోల్డెన్ అయ్యారు. 9వ షెడ్యూలులో ఉండడమో లేదా అని ఒక చర్చ ఉంది. పైగా అది మానిఫేస్టోలో ఉంది. అది ఏమి అవుతుందో తెలియదు. ఇదే కాక ముఖ్యమంత్రిగారు కంపెన్ సేషన్ సమస్య తెచ్చిపెట్టారు. ఇది వచ్చినప్పటికి దీనివల్ల ఏమైనా ఆలశ్యం అవుతుందేమో ఆలోచించాలి.

శ్రీ జె. వెంగళరావు :—కొత్తగా చెప్పిన మాట కాదు. పాత మాటే చెప్పాను.

శ్రీ వి. శ్రీకృష్ణ:—అది ఏక్టులోనే ఉంది.ఏక్టును మరచిపోతున్నారు. మళ్ళీ కంపెన్ సేషన్ అంటే ఇదివరకే తీసుకున్నవాళ్లకు కంపెన్ సేషను కట్టలేక ప్రభుత్వం దగ్గిర దానికి కావలసిన పెట్టుబడి లేక వాయిదా పడడం జరుగుతున్నది. పోనీ కంపెన్ సేషను అయితే మళ్ళీ దీనికి ఏమి దుస్థితి పట్టబోతుందో చేసేముందుమాత్రం కొంచెం ఆలోచించుకొని ఒక పద్ధతిలో చేయడం మంచిది. చివరికి దీనిని సీరు కారిస్తే మాత్రం ప్రజలు ఇక సహించరు. చాలా అసంతృప్తి పెరుగుతుందని చెప్పదలచుకొన్నాను. దేవస్థానం భూముల విషయంలో కేబినెట్ సబ్ కమిటీ అయింది కాని దేవస్థానం భూముల క్రింద తినేవాడు తినేస్తునే ఉన్నాడు. కనుక అక్కడ వచ్చిన సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం వెంటనే పూనుకోవాలి. హోర్ సైట్సుకు సుమారు 5 కోట్ల రూపాయలు ఇచ్చారు. 25 కోట్ల రూపాయల వరకు ల్యాండ్ కొని ఇవ్వవచ్చు అన్నారు. కాని ఎక్సిపిడైటు చేయవలసి ఉంటుంది. క్రింది మెమినరిరీని మాత్రం ఎలర్టు చేయకపోతే దాని ఫలితాలు దక్కవు. దానిని ఒకటి చేయవలసిన అవసరం వుంది. ఆది హవుస్‌లో రిప్లక్టు అయింది. హౌసు సైట్సు, బంజర్ల పంపకం, పట్టాలు ఇవ్వడం వెంటనే తొందరగా డిస్పోజు అవ్వాలి. హరిజనులమీద జరుగుతున్న అత్యాచారాలు చాలా వచ్చాయి హోవుసులో. ఇవి మళ్ళీ జరగకుండా ఉండేట్లు అధికారులు అందరికి జిల్లా కలెక్టరు ఎలర్టు చేయాలి. పోలీసు డిపార్టుమెంటు కూడా వాళ్లకు ప్రొటెక్షను ఇవ్వవలసిన అవసరం ఉంది. చేనేత కార్మికులు చాలా సీరియస్ కన్‌యిసిస్ ఫేస్ చేస్తున్నారు. గత 5 మాసాలలో రంగులకు గాని, నూలుకుగాని ధరలు 50 శాతం పెరిగాయి. నిరుద్యోగం

పెరుగుతోంది. అది పరిమ్కరించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. మా దగ్గిర 12 వందల కోట్ల రూపాయలు తీసుకొని వాళ్ళను సేఫ్ చేయకుండా ఎవరిని సేఫ్ చేయడానికి? నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రొడ్యూసర్స్‌కు మాత్రం ధరలు తగ్గుతున్నాయి. రైతు మాత్రం దిక్కూ దివాణం లేకుండా ఉన్నాడు అనేక రాష్ట్రాల్లో. వీటికి కాన్ప్లిక్టు పెట్టకూడదు. పట్టణాలకు, గ్రామాలకు తగాదా పెట్టే న్యాయం కొన్నాళ్లు జరిగింది. కాబట్టి కార్మికులకి రైతుకు తగాదా పెట్టింది. వాళ్లంతా కార్మికులే గాని, పట్టణ ప్రజలే గాని, పేద ప్రజలే గాని అందరూ కూడా దోపిడీ చేయబడేవారే. మిడిల్ మేన్‌ను, మోనోపలీస్‌ను, ల్యాండు లార్డ్సును గుర్తు పెట్టుకొని వాళ్ళమీద డైరక్షన్ చేయాలి తప్పితే కార్మికుణ్ణి రైతు మీద, రైతులను కార్మికుల మీద ఉసిగొల్పటంవంటి ఈ తంటా ఇంక సాగకూడదు. మన డైరక్షన్ అంతా మిడిల్ మెన్, మోనోపలీస్, ఎక్స్‌ప్లాయిటర్స్, ప్రాఫిటీర్స్, బ్లాక్ మార్కెటీర్స్ వాళ్ల మీదకు తిప్పాలి. రిజిస్ట్రేషన్ మెంట్సు ఎంతో జరుగుతున్నాయి, జరుగుతోనున్నాయి. ఏంప్లాయిమెంట్ ఎక్స్‌చెంజిలో అన్‌ఎంప్లాయిడ్ వాళ్ల లిస్టు చూస్తే ఎంత జరుగుతున్నాయో మనకు తెలుస్తుంది. మనం పెరుగుతున్న జనాభాకు అనుగుణ్యంగా మాత్రం చేయడం లేదనేది దృష్టిలో పెట్టుకోవాలి. పెట్రోల్ గవర్నమెంటు బీడీల మీద వేసిన పన్ను వల్ల కొన్ని వేలమంది బీడీ కార్మికులు ఈ రాష్ట్రంలో ఎపెక్టు అవుతున్నారు. దానిని మీరు సెంట్రల్ గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చి మార్చకపోతే వేల కొద్దీ బీడీ కార్మికులు నిరుద్యోగులు కాబోతున్నారు. ల్యాండు రెవిన్యూ కలెక్షన్సు ఉన్నాయి. ల్యాండులార్డ్సుకు ఇంత కంపెన్‌సేషన్ ఇవ్వడానికి మనం వప్పుకుంటున్నాము కదా, కమర్షియల్ సెక్సెస్ మీద రాబోయే 8 కోట్ల రూపాయలు తీసివేయడానికి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకొంది. కాని ప్రతిపక్ష నాయకులు ఏమంటున్నారు మాకు తుఫాను వచ్చిన సందర్భంలో గోళ్లు ఊడగొట్టి వసూలుచేసి ముందు ఎప్పుడో తిప్పివేస్తున్నాము అని చెప్పే మాట అంత మంచిది కాదు అంటున్నారు. ఈ సంవత్సరం వసూళ్లు చేయలేకపోయారు. వసూలు చేసింది ఉంటే అది ఎడ్జస్టు చేయండి.

శ్రీ [illegible] వెంగళరావు :—[illegible]

శ్రీ చెట్టి కృష్ణ :—ఈ పరిస్థితుల్లో [illegible]

[illegible]

[illegible]

[illegible]

1-10 p. m. వెండికోస్ రెండువేల మంది ఉన్నారు. వారు తప్పు చేశారు. అందరూ దానిని గుర్తించారు. వారి ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయడానికి నాలుగు, నాల్గున్నర లక్షల కన్నా ఎక్కువకాదు. అది పెద్ద ప్రాబ్లమ్‌కాదు. ఇలాంటి చిన్న చిన్న విషయాలమీద పట్టుపట్టవద్దు. మనము ప్రిస్టేజి కోసము పోకూడదు. వారు తప్పును గుర్తించారు. అర్రెంటీసులను సరి అయిన పద్ధతిలో ఇండస్ట్రీస్‌లో ఎబ్‌సార్బు చేసుకోవడం లేదు. అర్రెంటీసులకు సరయిన పద్ధతిలో ఎంక్రెమ్స్ ఎగ్జామినేషన్లకు ఒక సారి స్వస్తి చెప్పడం మంచిది. వారు సబ్జక్టు మీద శ్రద్ధగా చదివి మూడు సంవత్సరాల తరువాత ఎగ్జామినేషనుకు కూర్చొని థ్రెపీలో 80 మార్కులు వచ్చి ఫస్టుక్లాస్ వస్తే ఎంక్రెమ్స్ క్రెస్టులో రాకుండా పోతున్నాడు అంటే దీనికి కారణం ఏమిటి? ఇవి లా కోర్సులకు, ఐ. ఐ.డికి కూడా వస్తున్నాయి. మామూలు బి. ఏకి, పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులకు, ఎంక్రెమ్స్ ఎగ్జామినేషనులు వస్తున్నాయి. తరువాత యూనివర్శిటీలను అన్నిటిని డెమోక్రటిక్‌గా చేయడం అవసరం. అది ఒకటి చేయాలని నేను చెపుతున్నాను. ఇప్పుడు కాలేజీల విషయం ఒకటి అనౌన్సు చేశారు. లైబ్రేరియన్స్‌కి, ఫిజికల్ డైరక్టర్సుకి ఈ స్కేల్సు అప్లయి చేయడం లేదు.

(శ్రీ) డి. వెంగళరావు:—యు.జి.సి. స్కేల్సుకి వారు చెప్పిన కండిషన్సు ఫీసేసి ఇన్ టోటో అమలు చేశాము.

(శ్రీ) వి. శ్రీకృష్ణ:—ఈ రెండు కేటగిరీలకు అమలు పరిచారా?

(శ్రీ) డి. వెంగళరావు:—దాంట్లో ఏది ప్రాసి ఉంటే అది.

(శ్రీ) వి. శ్రీకృష్ణ:—దానిలో ఈ రెండు కేటగిరీసు ఉన్నాయా?

(శ్రీ) డి. వెంగళరావు:—చాలా కేటగిరీసు వస్తూ ఉంటాయి.

(శ్రీ) వి. శ్రీకృష్ణ:—మనము కూడా మంచిపనులు కొంచెము తగ్గించేటట్లు తీసుకొని చేయాలి. పంచాయతీ బోర్డుల పెత్తనాన్ని ఇంకా ఎక్కువ చేయాల్సి వాయిదా వేయవద్దని మనవి చేస్తున్నాను, పొలిటికల్ ప్రిజనర్సు విషయంలో మీరు స్టేట్ మెంటు ఇచ్చారు. మేము రాజ్యాంగాన్ని కూడా విత్‌డ్రా చేసుకొన్నాము. దానిని స్టిక్టుగా, వార్డెనర్ ప్రకారం చేసి పారిసిపేటింగ్ స్టేట్ చేయాలని మరొకసారి చెబుతున్నాను, కేసెస్ విత్‌డ్రావల్ అట్టిపెట్టి 42 వ కాన్‌స్టిట్యూషన్ ఆమెండుమెంటులో ఇంటర్నల్ డిస్టర్బెన్సెస్, అలీ ఇండియా పేషన్స్ ప్రొవైడ్ చేయండి. మిసా దాంట్లో ఇన్‌క్లూడు చేయడానికి అబ్జెక్షన్ చేశాము. అది ఈరోజు వరకు అలాగే ఉంది. దానిని తీసివేయాలి. ముఖ్యంగా గవర్నమెంటు ఇక్కడ నుంచి ప్రెషర్ తీసుకునేది ఆ పని చేయాలి, అది అట్లాగే ఉంచి పర్మిషన్ ఇవ్వమని అడుగుతున్నారు. ఈ ప్రివెంటివ్ డిటెన్షన్ గవర్నమెంటు ఉంచే సామాన్య ప్రజల మీద. ఇతరుల మీద ఉపయోగించ వచ్చు కాబట్టి ఈ విషయము కూడా ఆలోచించమని చెప్తున్నాను. 42 వ అమెండుమెంటులో ఆల్ నాక్సస్ క్లాజులు తీసివేస్తామని చెప్పి అబ్జెక్షన్ గవర్నమెంటు

రించిన తరువాత ఇప్పటి సెంట్రల్ గవర్నమెంటు ఆ పని చేయకుండా దానిని వాయిదా వేస్తున్నారు. ఆ క్లాజెస్ మాత్రం మార్చాలని చెప్పాలి. కేరళా గవర్నమెంటు ఎమర్జెన్సీ ఉండగా బోనసు ఇవ్వవద్దని సైనుంచి ఆదేశాలు ఉన్నప్పటికి 1976 ఏనమ్‌కి 4 శాతం బోనసు ఇచ్చారు. ఈ సంవత్సరం 8.3 శాతం బోనసు ఓనమ్‌కి ఇవ్వడానికి ఇనీసియేటివ్ తీసుకున్నారు, శిక్షలు పడిన పొలిటికల్ ప్రిజనర్సుని 60 శాతమే రిలీజు చేస్తూ మిగతా కేసులు రెవ్యూ చేస్తున్నారు, అట్లాంటి ఇనీసియేటివ్ బెంగాల్లో గాని, తమిళనాడులోగాని లేక జనతా స్టేట్స్ లోగాని రావాలి. కేరళలో ఇస్తున్నట్లు 8.3 శాతం బోనస్ కాంపిటీషన్‌తో డిక్లేర్ చేయాలి.

Let all the Governments take the challenge and come forward with their own proposals and their own action.

(శ్రీ జె. వెంగళరావు:—కేరళలో యు.జి.సి. స్కేల్సు అమలు చేశారా అన్నది కూడా చెప్పండి.

(శ్రీ వి. శ్రీకృష్ణ:—వారికి అదివరకు ఉన్న స్కేల్స్ ఎక్కువగా ఉన్నాయి. యు. జి.సి కన్నా వారి స్కేల్సే ఎక్కువగా ఉన్నాయి. ఇంక స్టీలు ప్లాంటు రామగుండము థర్మల్ స్టేషన్, కాకినాడ ఫేర్టిలైజరు ఫ్యాక్టరీ, పైరు—ట్యూబుల ఫ్యాక్టరీ మొదలయిన విషయాలు ఉన్నాయి. రాయలసీమ ప్రాంతానికి మనము వాటర్ పూర్తిగా ఇవ్వలేము కాబట్టి ఇండస్ట్రియల్‌గా దానిని డెవలప్ చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెబుతున్నాను. ఆగ్రోబేస్డ్ ఇండస్ట్రీసుని డెవలప్ చేయాలి. ఇంటర్ స్టేట్ వాటర్ డిస్‌ప్యూట్‌ని త్వరగా పరిష్కారము చేసుకొని మన శాష్టీ అభివృద్ధి చెందాలని ఇందులో ఇనీసియేటివ్ తీసుకొని చేయమని చెపుతున్నాను. ఈవేళ మీరు యేమి చేయాలన్నా, ఎలా చేయాలో సెంట్రల్ పైనాన్సు మినిస్టరుగారు స్పీచ్‌లో ఒక భాగము చదివారు. స్టేట్సుకి ఉన్నటువంటి నేషనల్ బిల్డింగ్సు ఏక్టివిటీసులో రాష్ట్రీయులకు ఉన్నటువంటి రిసోర్సెసు చాలా తక్కువ. బడ్జెట్సు రిసోర్సెసు అంతా అక్కడే ఉంటాయి మేజర్ పోర్టసు అక్కడే ఉంటాయి. అందుకు గవర్నమెంటు ఆఫ్ ఇండియా యొక్క బడ్జెట్ బాలెన్సెసు మీద ఆధారపడి ఉంటాయి. అది వాస్తవము. కాని ఒక ప్రమాదము జరుగుతోంది. ఒకటి చెపుతున్నాను. నేషనల్లీ ఏక్సెప్టెడ్ పోలిసీసు ఉన్నాయి. Attack on monopolies. పబ్లిక్ సెక్టర్ కమాండింగు హైట్సు వెళ్ళాలి. మన ఎకానమీ సెల్ఫ్ రిలయెంటుగా ఉండాలి. ఇండిపెండెంటు సెల్ఫ్ రిలయెంటు ఎకానమీ ఉండాలి. లాండు రిఫారమ్సు అమలు పరచాలి. ఇన్‌హెరిటెన్స్ టాక్స్ ఇండస్ట్రీసును నేషనలైజు చేయాలి. ఇవన్నీ కూడా నేషనల్లీ ఏక్సెప్టెడ్ పోలిసీసు, ఒక వైపు నుంచి శీఘ్రమైన అటాక్ వస్తోంది. సంజయ్ గాంధీగారు వచ్చినప్పుడు చిత్తరంజన్ పేటిమీద ఎటాక్ పెట్టలు పెట్టారు. దీని మీద మేము 1978 జనవరిలోనే for the first time in the whole of India

మన శాసన సభలోనే ఈ పాలసీలను మూడు సార్లు ఎటాక్ చేశాము. అలాంటి వారిని తీసుకువచ్చి మనము బ్రహ్మరథం పట్టి ఊరేగించాము. ప్రొటొకట్ కూడా విస్మరిస్తున్నాము. మోనోపలిస్టులు, బిర్లాలు అని ప్రక్కనే చేరి కాకస్‌గా తయారయి కొంపలో చేరి ప్రయిమ్ మినిస్టరు వెనకాల ఎలా మద్దతు ఇచ్చారో అన్నది 1976 జనవరిలోనే ఈ శాసన సభలోనే చెప్పాము. అటాక్ చేశాము. మళ్ళీ ఈవేళ సెంట్రల్ గవర్నమెంటు బడ్జెటులో కాని దాని పాలసీల్లో కాని అదే విధంగా వస్తున్నాయి. Concession to monopolies particularly through the budget. Multinationals are being invited with vigour to enter strategic sector of economy. ఇప్పుడు ఏమి ఉన్నాయో వాటిని ఉంచుతాము అన్నారు. But, public sector was the first attack. ఇక మాత్రము పెట్టమన్నారు. అసలు Nationalisation is not a panacia for all evils అని హెవీ ఇండస్ట్రీస్ మినిస్టరుగారు ప్రకటించారు. ప్లానింగు ప్రయారిటీస్ మొత్తము ఛేంజి అయ్యాయి. మన సెల్ఫ్ రిలయంట్ ఎకానమీ తప్ప ప్లానింగు ప్రయారిటీసు అన్నీ ఛేంజి అయ్యాయి. స్టీలు ప్లాంట్సు ఎక్స్‌పేన్‌షన్ ఆపేశారు. బొకారో, రాంచీ స్టీలు ప్లాంటుల ఎక్స్‌పేన్‌షన్ ఆపేశారు. వచ్చి తీసుకోమని వెస్టు జర్మన్స్‌ని ఇన్‌వైటు చేస్తున్నారు. హెవీ ఇండస్ట్రీసుకి ఫారిన్ కన్సరన్సిని ఇన్‌వైటు చేస్తూ మన రామెటీరియల్ తీసుకుని ఇండస్ట్రీస్ పెట్టి మళ్ళీ ఫినిస్డ్ ప్రొడక్టు వారు తీసుకువెళ్లే పద్ధతిలో కొలాబరేషన్ ఎగ్రిమెంట్సు తయారయ్యాయి. మన మోనోపాలిస్టు ఆ మోనోపాలిస్టును కొలాబరేట్ అవుతున్నారు. హెవీ ఇండస్ట్రీసుకి స్మాల్ ఇండస్ట్రీస్‌కి కౌంటర్ పోస్టు పెడుతున్నారు. హెవీ ఇండస్ట్రీస్ పబ్లిక్ సెక్టర్‌లో లేకుండా మోనోపలిస్టుల చేతిలో పెడితే మన స్మాల్ ఇండస్ట్రీస్‌ని ఏటాక్ చేస్తారు. మన ప్రజలను ఎక్స్‌ప్లాయిట్ చేస్తారు. ఈ ఇండస్ట్రీస్ అన్ని మోనోపలిస్టుల చేతిలోకి పోతే స్మాల్, మీడియమ్ ఇండస్ట్రీస్ దెబ్బతింటాయి. అది ఒకటి గమనములో ఉంచుకోవాలని ఇవిఅన్నీ నేషనల్లీ ఏక్సెప్టెడ్ పోలసీపని చెపుతున్నాను. సామ్రాజ్యవాదుల సహకారము మీద ఆధారపడితే ఏమౌతాయో మనకు తెలుసు. ఇండిపెండెంటు ఎకానమీ మీద బేసిక్ ఇండస్ట్రీస్‌కి మనకు కావలసిన హెవీ ఇండస్ట్రీస్‌ని స్థాపించడానికి మన కాళ్ళమీద మనము నిలబడాలి. ముఖ్యంగా స్టీలు, ఐరన్, ఆయిల్, కెమికల్సు ఇలా అనేకం ఉన్నాయి. ఇటువంటి బేసిక్ ఇండస్ట్రీసుని గవర్నమెంటు సెక్టార్‌లో మనము సెల్ఫ్ రిలయెంటుగా అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉంది. వాటిని సాధించడానికి వ్యవసాయరంగము నిలబడి ఆ రంగంలో సెంటర్‌ని పోర్సు చేసి అప్‌హోల్డ్ చేసి సాధించడానికి ప్రయత్నము చేయాలి. అప్పుడే మనము ప్రయిసెస్ కంట్రోలు చేయగలుగుతాము. రూపాయి మారకం విలువ స్థిరంగా ఉంచగలుగుతాము. సరయిన పద్ధతిలో మన ఎకానమీ సెల్ఫ్ రిలయంటుగా మారిపోయేదానికి ప్రయత్నము చేయాలి. దీన్ని గురించి మేము ప్రతి బడ్జెట్ సమయంలోనూ ప్రత్యేకంగా చెప్పాము. ఈ బడ్జెట్ ప్రసంగంలో కూడా మరొక్కసారి చెప్పదలచాము. ఆర్థిక విధానానికి తీవ్రమైన లోపాలు ఉన్నాయని మేము చివరకు కాపలిస్టు వారిదారిలో వెళుతుంది. చివరకు మళ్ళీ మనమే ఏకస్వామ్యానికి తిరిగి

వికృత రూపం వచ్చే అవకాశం ఉంది కనుక ఫ్రీ మార్కెట్టు పోర్సు మీద ప్రమాదము ఉంది కనుక ఇది గమనించమని, చాలా జాగ్రత్తగా ప్రయత్నము చేయమని నేను మనవి చేస్తున్నాను. మారిటోరియమ్ ఆఫ్ వేషనలైజేషను. పెట్టాము. అంటే అర్థము ఏమిటి: కన్స్యూమర్ ఇండస్ట్రీస్‌ని ముందు వేషనలైజ్ చేయమంటే చేయడం లేదు. టెక్స్‌టయిల్స్, షుగర్, సిమెంటు, ఫెర్టిలైజర్సు ఇలాంటివి అన్నీ కన్స్యూమరు ఇండస్ట్రీస్. అవి చేయడం లేదు. స్టేటులో మనము రిజల్యూషను పెట్టాము. సపోర్టు చేస్తున్నాము. స్టేట్స్ అన్నీ కలసి ఈ విషయంలో ప్రయత్నం చేయాలి. మనము యూనానిమస్‌గా రిజల్యూషను చేశాము కాబట్టి వెంటనే చేయకుండా ఇక్కడి నుంచే టెకప్ చేసి వేషనలైజేషను ఎడ్వాన్సు చేయవలసిన అవసరం ఉందని చెపుతున్నాను. మీ చేతిలో 1200 కోట్లు పెడుతున్నాము అంటే ఈ రకమైన వేషనల్లీ ఏక్సెప్టెడ్ పాలసీలు ఇంప్లిమెంటు చేయడానికి వెనుకు చేయకుండా స్టేట్సు అన్నీ కూడా ఇనీసియేటివ్ తీసుకొని సెంట్రల్ గవర్నమెంటు మీద ప్రషర్ తీసుకొచ్చి ఆ రకంగా మన వేషనల్ ఇంటరెస్టు అనీ కాపాడవలసిన అవసరం ఉందని ముఖ్యంగా మనవి చేస్తున్నాను. 1-20p.m.

చివరిగా, ఒక మాట చెప్పాలి. స్టేట్ గవర్నమెంట్ రాబోయే ఎలక్షన్సు దృష్టిలో పెట్టుకుని, బిఫోర్ లో ఏమి జరిగిందో దృష్టిలో పెట్టుకుని, యూ లాండ్ రిఫార్మ్స్ విషయంలో వెనక్కిపోకుండా, సక్రమంగా అమలు జరపడానికి ప్రయత్నించాలి; ధరలను అదుపులో పెట్టడానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలి. ప్రొడ్యూసర్‌కు న్యాయమైన రేటు ముట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలి. మోనోపాలిస్టును, ఇండస్ట్రియలిస్టు కార్మికుల హక్కులను నేల రాస్తున్నాడు స్టేట్ గవర్నమెంటు చేతులు ముడుచుకుని కూర్చోవడం కాకుండా, కార్మికుల న్యాయమైన హక్కుల రక్షణకు పూనుకుని పని చేయాలి. దేశాన్ని, దేశ ఆర్థిక పరిస్థితిని సర్వనాశనం చేస్తున్న యూ మోనోలిస్టును, యూ విదేశీయుల హస్తాలను, యూ గుత్తపెట్టుబడిదారులను, పీరు చేస్తున్న దోపిడీని అరికట్టడానికి, వీటికి వ్యతిరేకంగా నిలబడడానికి ప్రభుత్వం కంకణం కట్టుకోవాలి. అందుకు అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు ధైర్యంగా తీసుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి :—అధ్యక్షా, ఒకటిన్నర మాసాలుగా మనం యూ బడ్జెట్టు పై చర్చ చేస్తూ, నేడు పూర్తిచేయబోతున్నాం. జూన్ 17వ తేదీన ప్రారంభమైంది. నేటితో ముగుస్తున్నాం. ఆరు దినాలు జరిగిన సాధారణ చర్చకు సమాధానం చెప్పేటప్పుడు నేను చెప్పాను. అప్పుడప్పుడు వారి వారి నియోజకవర్గాలకు సంబంధించిగాని, లేక ప్రత్యేక సమస్యల గురించి గాని వారు ప్రస్తావించిన విషయాలకు సంబంధించి, జవాబు చెప్పడం కష్టం అవుతుంది కాబట్టి డిమాండ్సు వచ్చినప్పుడు నా సహచర మంత్రులు వాటిని గురించి వివరంగా సమాధానాలు చెబుతారని మాట చెప్పాను. ఆ విధంగానే, యూ అన్ని రోజులూ కూడా చర్చ జరిగింది. అందరికి, కొంతవరకు యూ తృప్తికలిగివుంటుందని నేను అనుకుంటున్నాను. ఈ [illegible] యూ డిమాండ్సు పై చెప్పడం జరిగిందో వాటికి సంబంధించిన ఫీడ్‌బ్యాక్ తీసుకుని అవసరమైన చర్యలు తీసుకోమనే మాటగా, కాస్త

గట్టి గళంతో రంగదాసుగారు ప్రారంభించారు. నేను యీ సందర్భంలో ఒక విషయాన్ని మనవి చేయవలచుకున్నాను. అసలు ఇప్పుడు గాని, భవిష్యత్తులో గాని, యికముందు కేంద్రంలోని, రాష్ట్రాలలోగాని అపోజిషన్ చెప్పే మాటలను యథాలాపంగా తీసుకోవడం కాకుండా – కేంద్రంలోను, రాష్ట్రాలలోను వచ్చిన మార్పులను దృష్టిలో పెట్టుకుని చూస్తే–మన యొక్క ప్రజాస్వామ్యంలో అపోజిషన్‌కు గౌరవించాలని, ఏ పార్టీ ప్రభుత్వంలో వున్నప్పటికి, అపోజిషన్ చెప్పే మాటలను, పార్టీ వారు చెప్పే మాటలను కూడా జాగ్రత్తగా పరిశీలన చేయడమేగాక, తగు చర్యలు కూడా తీసుకునే సమయం, వాతావరణం దేశంలో వచ్చిందని నేను అనుకుంటున్నాను.

అధ్యక్షా, తమకు తెలుసు. ఈ రోజున పశ్చిమ బెంగాల్‌లో చూడండి – మార్క్సిస్టు గవర్నమెంటు వచ్చింది. పంజాబ్‌కు ధండి అకాలీ గవర్నమెంటు వుంది. తమిళనాడుకు వస్తే ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. పార్టీ గవర్నమెంటులోకి వచ్చింది. కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్, షేక్ అబ్దుల్లా గారి గవర్నమెంటు వచ్చింది. కేరళలో యింకొక విధమైన గవర్నమెంటు వచ్చింది. జనతాపార్టీ గవర్నమెంట్సు వున్నాయి కాంగ్రెసు గవర్నమెంట్సు వున్నాయి. దేశంలోవచ్చిన మార్పులు మనం ఎవరమూ విస్మరించలేము. అట్లానే, మొట్టమొదటిసారి కేంద్రంలో జనతాపార్టీ గవర్నమెంటు అనేది కనిపించడమేగాక, వారికి ఎప్పుడూ లేనటు వంటి గట్టి అపోజిషన్ కూడా ఏర్పడిందనేది కూడా మనం కళ్ళారా చూస్తున్నాం. అందుచేత, యీ దేశంలో వచ్చిన వచ్చిన యీ మార్పు, అసలు మన ఫెడరల్ స్ట్రక్చర్ ఫస్టుహైము ఏ విధంగా ఫంక్షన్ చేస్తున్నదనేది, డెమొక్రసీ ఏ విధంగా నిలద్రొక్కుకుంటున్నదనేది కూడా వుంది, తద్వారా మన ప్రజలు వెలిబుచ్చిన అభిప్రాయం ప్రకారం ఇటువంటి అనేకమైన సత్సాంప్రదాయాలు ఏర్పడక తప్పదు. అందుచేతనే, ఆ మాట చెబుతూ, నేను యీనాడు మన ప్రధానమంత్రి కూడా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.గత ప్రధానమంత్రి అపోజిషన్‌ను కన్‌ఫ్యూజ్ చేయాలనే సాంప్రదాయాన్ని అమలు జరిపింది, కాని, అంతకంటే ఎక్కువగా అనేక సమస్యలపైన, అనేకమైన గొప్ప సమస్యలపైన, దేశము మొత్తానికి సంబంధించిన సమస్య వచ్చినప్పుడు కూడా అపోజిషన్ పార్టీని పిలవాలని.....

(శ్రీ ఎం. ఓంకార్:—గతంలో ప్రధానమంత్రి ఎప్పుడు అపోజిషన్‌ను సంప్రదించింది? ఎప్పుడూ అనచడమేగదా.

(శ్రీ సి.వి.కె. రావు:—సంప్రదించి జైల్లో పెట్టింది.

(నవ్వులు)

(శ్రీ పి. రంగారెడ్డి:—అధ్యక్షా, ఈ చర్చల సందర్భంలో, నిన్న అపోజిషన్ ఉపనాయకులు మాట్లాడుతూ కొంత హీట్, ఉద్భవించింది, హైట్ కాకుండా అన్నారు. మొత్తం మైన, యీ ఒకటిన్నర మాసాలలో, నిజమే, ఒక్కొక్కప్పుడు

కాస్తోకూస్తో హీట్ వుంటే తప్ప మనకు లైట్ అనేది ఏమిటో అర్థం కాదు, అందుచేత, వస్తుంది హీట్.....

Sri A. Sreeramulu:-There was a lot of air throughout yesterday, lot of Heat and some light. There is a lot of loose air.

(శ్రీ) పి. రంగారెడ్డి:—అది మనం అనుకునే భావాన్ని బట్టి వుంటుంది. మనం చూసే విధానాన్ని బట్టి వుంటుంది. మన ఆలోచనబట్టి వుంటుంది.

(శ్రీ) సి.వి.కె. రావు:—వారు ఫైనాన్స్ మినిస్టర్ అనేది మరచిపోయి, వేదాంతంలో పడ్డారు...

(శ్రీ) పి. రంగారెడ్డి:—నేను వేదాంతం గాక, ఏమి జవాబు చెప్పాలి, మీరు మాట్లాడినదానికి.

రంగదాసుగారు తమ సహజధోరణిలో, గణాన్ని పైకెత్తి చెప్పినారు. (శ్రీ) కృష్ణగారు అనేక అంకెల వివరాలు యిచ్చారు. నేను అన్ని విషయాలూ ప్రస్తావించాలంటే, అధ్యక్షులవారు నాకిప్పుడు చాలా తక్కువ సమయం యిచ్చారు.

Sri A. Sriramulu:-He is going to philosophical heights.

(శ్రీ) పి. రంగారెడ్డి:—అధ్యక్షా, తమకు కూడా నేను చెబుతున్నాను. ఎందుకంటే—ఆ స్థానంలో కూర్చున్న అనుభవం కూడా కొంత వుంది నాకు. అందువలన చెబుతున్నాను. సభ్యులు చెప్పిన విషయాలపై సత్వరమే చర్య తీసుకోమన్నారు. అవును, కొంత, చర్య తీసుకోవడంలో కాలాన్వారం జరుగుతూ వుంటుంది, ఫైల్స్ కూడా క్విక్‌గా మూవ్ కాకుండా వుంటాయి. నేను దీనిని నూటికి నూరుపాళ్ళూ అంగీకరించకపోయినా కొంతవరకు యిది వాస్తవమే. అయితే, వీటన్నింటికీ సరియైన వాచ్ డాగ్ ఈ సభ అనేది నేమ మనవిచేస్తున్నాను. ఉదాహరణకు నిన్న మన గౌరవనీయులైన లేడీ మెంబర్ గారు యీ డ్రెస్‌లోన్ యిచ్చే విషయంలో ఒక ప్రశ్న వేశారు. అది టీచర్సుకే పరిమితమైవున్నది, ఇతర ఎంప్లాయీస్‌కు కూడా ఎక్స్టెండ్ చేస్తారా? అని అడిగారు. నేమ ఐ విల్ చెక్ దిస్ సజెషన్ అని చెప్పాను. నేను ఏమిటి చేశాను? ఆ కొశ్చన్ కాగితాన్ని చింపి, ఒక నోట్ వ్రాసి, యిది నేను యిచ్చిన ఆన్సర్ అని కెప్ దెయ్ ఎక్స్టెండ్ దిస్ టు అదర్ ఎంప్లాయీస్ ఆల్సో అని వ్రాసి నేమ ఫైనాన్స్ సెక్రెటరికి పంపించాను. ఇదేదో నేను నా గొప్పతనం చెప్పుకోవడం కోసం చెప్పడం లేదు. తరుమవలన్న ఆ పద్ధతిప్రకారంగా యీ హౌసుద్వారా కూడా మనం చేసుకోవచ్చు దీనిపై నే కాదు, నా సహచర మంత్రులకు సంబంధించిన యితర శాఖల విషయాలలో కూడా గౌరవసభ్యులు చెప్పిన సజెషన్స్‌ను నోట్ చేసుకుని, వీటికి సంబంధించి ఒక ప్రత్యేకమైన విధానాన్ని రూపొందించి కాబినెట్‌లో కూడా మేము చర్చ చేసి, సీనియర్ సెక్రెటరీసుతో కూడా చర్చ చేసి, మనం శాసనసభలో వచ్చిన విషయాలకు సంబంధించి మనం ఏమి చర్యలు తీసుకోగలము అని ఆలోచించి, ఒక పద్ధతిని రూపొందించి, సత్వరమే మీరు చెప్పిన వారిపై తగు చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తారని నేను మనవి చేస్తున్నాను.

1-30 p. m. ఇదే సందర్భంలో కుడిపూడి ప్రభాకరరావుగారు ఒక సూచన చేశారు. ఇది తమకు సంబంధించినది కూడా. యాలిగేషన్స్ వస్తున్నాయి. చాల యాలిగేషన్స్ చేసినారు. వాస్తవం నూటికి నూరు పాళ్లు ఉండవచ్చు, లేకపోవచ్చు. మనం వివిధ శాసనసభల యొక్క నిర్వహణ చూసినాము. పార్లమెంట్ చూసినాము. ఈ అనుభవంలో దాదాపు 1956 నుంచి యిప్పటివరకు రెండు ఏండ్లు తప్పితే శాసన సభలతోను, శాసన మండలిలోను మీరు ఉండే భాగ్యం కలిగింది. మనం సత్ సాంప్రదాయాలను ఏర్పాటు చేసుకొన్నాము. ఎప్పుడూ కూడ అటువంటి వేడితో యింతో అంతో శాసనసభ ప్రవర్తించలేదు అనే మాట తెచ్చుకోకుండా మన శాసనసభ నిర్వహించు కొన్న కీర్తి కూడ మనకు వున్నది. మన రూల్స్‌లో కూడ వున్నది అనుకుంటాను. ప్రైమ ఫేసియా కేస్ వున్నది అంటే వెంటనే కన్‌సరన్డ్ మినిష్టరుకు పంపించి రిప్లయి తెప్పించుకోండి. తరువాత యిక్కడ హైలైట్ చేయండి, తప్పు లేదు. కొన్ని కొన్ని యాలిగేషన్స్ చేస్తున్నారు. కోఆపరేటివ్స్ పైన, ఫాక్టరీస్ అండ్ ఫిగర్స్‌లో యాలిగేషన్స్ చేస్తున్నారు. అటువంటివి చేసినప్పుడల్లా నేను చూస్తున్నాను. వెంటనే చీఫ్ మినిస్టరుగారు తన సీట్‌లో నుంచి లేచి 24 గంటలలో చర్య తీసుకుంటాను అని చెప్పిన ఘటనలు ఎన్ని వున్నాయో గత మూడు సంవత్సరాలలో మీరు పరిశీలిస్తే బాగుంటుందని కోరుతున్నాను. కరప్టు ప్రాక్టీసెస్ పెరుగుతూ వుంటే వారందరిని ప్రోత్సహించాలనో, లేకపోతే దానిని ప్రాపకం చేయాలనికాదు. వీటన్నింటికి మనం ఎలర్ట్‌గా ఉన్నట్లయితే భవిష్యత్‌లో జరగడానికి అస్కారం ఉండదు. కాబట్టి అటువంటి సాంప్రదాయం కూడ భవిష్యత్‌లో పెట్టుకుందాము అని వారిని మనవి చేస్తున్నాను. ఆఫీసర్స్ పైన విమర్శలు వస్తున్నవి. ఇక్కడ అవకాశం వున్నటువంటి వారు చెప్పుకోవచ్చు. వాస్తవం ఉండవచ్చు కూడ. కాని యిక్కడ పబ్లిక్‌గా హైలైట్ చేసే దాని కన్న దానిని కూడ పరిశీలన చేయండి. ఇదివరకు ఎన్నోసార్లు చెప్పినారు. వాటికి సంబంధించిన ఫైల్స్ మీ ముందు పెడతామని చీఫ్ మినిష్టరుగారు చెప్పినారు. మీరు చూడండి, అటువంటిది వాస్తవం ఉన్నట్లయితే హైలైట్ చేస్తాము. కరప్టు ఆఫీసర్స్‌ను మరోకరినో ప్రోత్సాహం చేయాలని కాదు. ఇది మనం చెప్పినట్లు యితే మంచివారికి కూడ నిరుత్సాహం ఏర్పడే ప్రమాదం వున్నది. అట్లాంటిది కాకుండా ఫాక్టు వాస్తవాన్ని కరప్టు చేసిన వారిపైన కఠిన చర్య తీసుకోనేది కూడ మనం ఆమలులో పెట్టుకోవచ్చు. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ వీటిని గురించి ముందే ఒక ప్లాన్ ఉండాలి ప్రోగ్రామ్ ఉండాలి అని నారాయణరెడ్డిగారు సూచన చేశారు. అది మంచి సూచన. ఇప్పటికే వున్నది. యిది నేను కూడ అనుకుంటున్నాను. ఇది చాలదు. ఇదివరకు కూడ ప్రతిపక్షం నుంచి ప్రతిపక్ష నాయకులు శ్రీ కాశ్యప్ గారు సజెస్ట్ చేసినారు. మార్చిలో ఎక్స్‌పెండిచర్ అంతా చేసినట్లు తెలుస్తున్నది, ఎందుకు అంతవరకు నిలుపుకొని లాస్ట్ మంత్‌లో ఈ ఎక్స్‌పెండిచర్ చేస్తారు అన్నే మాట చెప్పినారు. ఒక్కొక్కప్పుడు మార్చి నెలలోనే ఈ ఏలాట్‌మెంట్ అంతా ఖర్చు కావాలని తొందరపాటుతో చేసినట్లు యితే దానివల్ల మనం చేసే కార్యంలో గాని, లేకపోతే కొనుగోలు చేసే దానిలో గాని అనేక విధాలుగా నష్టం వచ్చే విధంగా ప్రవర్తించడానికి అస్కారం వున్నది. అందువల్ల సెక్రటరీస్ శాఖల

అప్పుడప్పుడు సమావేశం అయి రెవ్యూ చేసుకోవడం అనేది వున్నది. దానిని మరింత కట్టుదిట్టం చేసి క్వార్టర్లీ, బై మంత్లీ, ప్రైమంత్లీ రెవ్యూ చేయాలి. మినిస్టర్స్ లెవెల్‌లో కూడ ముగ్గురు నలుగురు మినిస్టర్స్‌కు సంబంధించినవి ఉంటాయి. అవన్నీ రెవ్యూ చేసుకొనే సాంప్రదాయాన్ని ఫనిష్‌మెంట్‌లో వెల కొల్పి అన్‌ప్లాన్డ్‌గా జరిగి పోయింది, ఆఖరు వరకు మిగిలిపోయింది అనేది లేకుండా దేనికి ఆయితే కేటాయింపులు చేసే సభ్యులందరి ఆమోదం పొందబడినవి సరైన కాలంలో సరైన పద్ధతిలో జరిగేటట్లు చూస్తామని మనవి చేస్తున్నాను. అనేక కమిటీస్ వున్నాయి. పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటి విషయం శ్రీకృష్ణగారు చెప్పారు. ఈ హౌస్ నుంచి ఏర్పాటు చేసే కమిటీస్ ఉన్నాయి. ఈ కమిటీల యొక్క రిపోర్టును యిక్కడ చర్చ చేయకూడదు దానిని వోటింగ్‌కు వచ్చే విషయంగా చేయకూడదు, హౌస్ కమిటి యిచ్చిన రిపోర్టు హౌస్ రిపోర్టు క్రింద తీసుకోవాలనే పద్ధతి సైన చేయకుండా ఉన్నాము. ఈ రిపోర్ట్సు పేపెంట్ కన్‌సిడరేషన్ అని ఈ హౌస్ చర్చ చేయడం మంచిది. అడ్మినిస్ట్రేషన్‌కు ఉపయోగ పడుతుందని నా అభిప్రాయం. పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటి రిపోర్టు వచ్చినది, అని శాసన సభ్యులకు యిస్తే ఎంత మంది దానిని సవివరంగా పరిశీలన చేయడం గాని, ఏ డిపార్టుమెంట్ చేసినది ఏమి చేయడం లేదనేది తెలియకుండా పోతోంది. కమక అటువంటి సాంప్రదాయం కూడ మనం ఏర్పాటు చేసుకోవడం వల్ల అది మన అడ్మినిస్ట్రేషన్‌కు తోడ్పడుతుంది. నారాయణరెడ్డిగారు చెప్పినట్లు కన్‌సల్టేటివ్ కమిటీస్ ఆ యా శాఖలలో పూర్తిగా రెవ్యూ చేసే పద్ధతిగా మనం చేసుకొన్నట్లయితే యిప్పుడు అనేక మంది గౌరవ సభ్యులు చెప్పిన లోపాలు సరిదిద్దుకోవచ్చునని అభిప్రాయపడుతున్నాను. ఓంకార్ గారు చాల విషయాలు చెప్పివారు. చాల రోజుల నుండి చెపుతున్నారు. ఇప్పుడు లోకి వెళ్లాల్సిన అవసరం లేదు. వారు చెప్పిన విషయం చూస్తాను. ఈశ్వరీ బాయిగారు, పి.వి.కె. రావు గారు యింకా యితర స్నేహితులు చెప్పారు. శ్రీకృష్ణగారు లాండ్ రిఫారమ్స్ గురించి చెప్పారు. లాండ్ రిఫారమ్స్ విషయం ఇదివరకు కూడ ప్రస్తావనకు వచ్చినది. ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం దానిని ముణ్ణంగా అమలుపెట్టడం అది అనేకసార్లు చెప్పడం జరిగింది. కోర్టులకు వెళ్ళడం అక్కడ కొంత జాగు అయ్యే పరిస్థితి కలగడం జరుగుతున్నది. దానికి ఏమి చేయగలుగుతాము అనేదానికి వారు చేసిన సూచనలు ఆలోచించడం జరుగుతుంది. ఇండ్యూస్ ఏమి చేస్తారు అని చెప్పినదానికి యిప్పుడు సమాధానంచెప్పే పరిస్థితిలో లేదు. హరిజన్స్‌పైన జరిగిన అట్రాసిటిస్ విషయం కూడ యిక్కడ చర్చ జరిగింది. ఫిగర్ అయినాయి. వారిపైన కఠిన చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. తీసుకుంటామనేమాట చెప్పడం కాదు. అటువంటిది జరగకుండా జాగ్రత్తగా prevention is better than cure అన్నట్లుగా ఈ వచ్చిన వాతావరణంలో ఈ జరిగిన ఘటనలు దృష్టిలో పెట్టుకొని ఎవరిద్వారా ఏ విధంగా ఏ వర్గాలద్వారా జరుగుతున్నాయనేది దృష్టిలో పెట్టుకొని అవి జరగకుండా ఉండే పరిస్థితులు ప్రభుత్వం తప్పకుండా కల్పిస్తుందని మనవి చేస్తున్నాను. వైరెవ్

గురించి కూడ కొంత ప్రస్తావన వచ్చింది. పశ్చిమ బెంగాల్ ఫైనాన్స్ మినిస్టర్ ఇదివరకు ఆయన గవర్నమెండ్ ఆఫ్ యిండియాకు అడ్వయిజరుగా ఉన్నారు మిత్రా అనే ఆయన వారు చెప్పిన రెండు మాటలు—

"The States", he said "could do little about controlling o prices sinc creation of additional money supply by increasing the ne bank credit, as much as; the entire Central Budget, was entirel within the control of the cntral Government. The West Benga Government would do its bit by policing and such means, but there are certain things beyond our control, Sooner or later, the stat and centre would have to sit down and sort out the fiscal relationshi We do not want to hustle things. But there should be a national de bate on this 'Dr. Mitra said

1-40 p. m. అనేక వర్యాయాలు ధరలకు సంబంధించి మనకున్న పరిమితమైన పరిధిలో మన తీసుకోవలసిన చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. భవిష్యత్తులో మరిం కట్టుదిట్టంగా చర్య తీసుకోడానికి కూడా ప్రయత్నం చేస్తాము. జాతీయ స్థాయిలో దీ పరిష్కారానికి ఆలోచన జరగలేదు. నాకు చాలా సంతోషంగా ఉంది. మన ప్రధా మంత్రి మొరార్జీ దేశాయి గారు ఈ విషయాన్ని సీరియసుగా తీసుకోవడం ప్రారంభి చారు. వారికి ఉన్న సహజమైన విశ్వాసంతో నమ్మకంతో ఇండస్ట్రియలిస్టులకు అప్పీల్ చేసారు. దాని పర్యవసానం, ఫలితం ఇవ్వి మాసాలైన తరువాత చూస్తున్నాం తమకు విస్మయం కలిగింది, విరాశకలిగింది అనే మాట వారు కూడా చెప్పారు. ముఖ్ మంత్రులందరిని పిలిచి కేంద్ర మంత్రి మండలిలోని పెద్దలను చేర్చి దీనిపై ఒక సుదీర్ఘమైన చర్చ జరిపి ముఖ్య మంత్రుల కాన్ఫిడెన్స్‌లోనికి తీసుకుని కొన్ని చర్యలు తీసుకుంటామనే మాట చెప్పారు. ఎల్లుండి ముఖ్య మంత్రుల సమావేశం ఏర్పాటు చేసారు, ధరల విషయంలో కట్టుదిట్టమైన చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకుని వాటికి తోడుగా మన చర్యలు కూడా చేర్చి తప్పకుండా ధరలను ప్రభుత్వం పెరుగకుండా చూస్తుందని ధరలు పెరిగే అన్ని వస్తువులపైన ఎప్పటికప్పుడు కన్ను పెట్టి జాగ్రత్త వహిస్తుందని నేను వారికి మనవి చేస్తున్నాను. ఎంటన్స్ పరీక్షల విషయం శ్రీకృష్ణ గారు చెప్పారు. గత కొద్ది మాసాలలో ఏ విధంగా స్ట్రయిక్స్ ఆవశ్యకత వచ్చిందో మనం చూస్తున్నాము. చాలా ప్రదేశములలో రిలే హంగర్ స్ట్రయిక్స్ జరుగుతున్నాయి. ప్రదర్శనలు జరుగుతున్నాయి. మనం చూస్తూనే ఉన్నాము. ప్రతిపక్షంలో ఉన్న పెద్దలను ప్రత్యేకంగా దయచేసి అడుగుతున్నాను. గత మూడు సంవత్సరాలలో ఎన్ని సమస్యలను స్ట్రయిక్ స్థాయికి రాకుండానే, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి కాని పెన్షనర్లకు సంబంధించి కాని టీచర్లకు సంబంధించి కాని ఏ వర్గం వారైనప్పటికి పరిష్కారం చేసిందో ఆలోచించండి. వారందరికి సమస్యలు లేకుండా లేవు కదా.

శ్రీ ఎమ్. ఓంకార్ :— పోలీసులను పంపి అణచివేసారు, అడిగే అవకాశం లేకుండా చేసారు.

శ్రీ పి. రంగారెడ్డి :— నేను ఏమి చెప్పినా ఓంకార్ మొక్క గేయాన్ని మాన్పించలేను,

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి (కలువకుర్తి) :— గేయం కాదది, గాయం.

శ్రీ పి. రంగారెడ్డి :—గాయాలైతే మానిపోతాయి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఎమెర్జెన్సీ కాలంలో సమ్మెలు ఎట్లా వస్తాయి?

శ్రీ పి. రంగారెడ్డి :— ప్రీయిర్స్ లేకుండా ఎన్ని పరిష్కారం చేసారో దయ చేసి చూడండి.

శ్రీ ఎమ్. ఓంకార్ :—"ఈనాడు" పత్రికలో జరిగిన పరిష్కారం ఉంది కదా.

శ్రీ పి. రంగారెడ్డి :—ఆఖరున చెబుతాను. ఈ సమస్యను మీరు మాన్పించక పోతే మా హక్కులకు రక్షణ లేకుండా పోతుంది. నేను చెప్పిన తరువాత అడుగ వచ్చును కదా. నా అభిప్రాయం నేను వెలిబుచ్చుతున్నాను. మూడు సంవత్సరాలలో వచ్చిన సమస్యలు, మేము పరిష్కారం చేసినవి మీకు లిస్టు కట్ చేసి ఇవ్వమంటే ఇస్తాము. మనకున్న వనరులను దృష్టిలో పెట్టుకుని వాటిని పరిష్కారం చేయాలనే విధానంతో ముందుకు పోతున్నామా, లేక మొండిచేయి చూపాలని విధానంతో ఉన్నామా అవి ఆడుగుతున్నాము. మీరే నిర్ణయం చేయండి -అనేక సమస్యలు, ఇంకా ఉన్నాయి. లేవవడం లేదు, సద్భావంతో సహృదయంతో చేస్తామా లేదా?

శ్రీ సి.వి.కె. రావు :—మేము నిర్ణయం చేస్తే మీరు ఒప్పుకుంటారా?

శ్రీ పి. రంగారెడ్డి :—మీరొక్కరే కాదు కాని పెద్ద సమస్యలు....ఏ సమస్య నైనా పరిష్కారం చేయాలని చూసాం కాని కష్ట పెట్టాలని కాని కష్టపడితే సంతోషించాలని కాని ప్రభుత్వ ఉద్దేశం కాదు. ఈ ప్రభుత్వంలో ఆటువంటి వారెవరూ లేరని చెబుతున్నాను. ఈ సమస్య వచ్చింది, దీనిని సమస్యయంచేసి పరిష్కారం చేయగలిగాము, దీనివల్ల ప్రజలకు మేలు కలిగింది—ఇటువంటి కీర్తి రావాలని మాకు మాత్రం ఉండదా? మాకూ ఉంది. ఈ పని చేయలేదని బహిరంగం చెప్పుకునే అవకాశం ఎవరికీ ఇవ్వాలని మాకు కూడా లేదని మనవి చేస్తున్నాము. ఇప్పుడున్న సమస్యలను కూడా తప్పనిసరిగా సహృదయంతో పరిష్కారం చేయాలనే మా ఉద్దేశం. ఇక్కడ జరిగిన ఏదో విషాద ఘటన మమ్మల్ని మధ్యపరుస్తుందని అనుకోవలసిన అవసరం లేదు. మనకున్న వనరులు చూసుకోవాలి. దానికి పర్యవసానంగా ఏమి అవుతుందనేది కూడా ఆలోచించాలి. అవసరమైతే మీ బోటి పెద్దలను ప్రతివక్షంలోని పెద్దలను పిలిచి పరిష్కారం చేసుకోవచ్చును. నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను-ఈ రాష్ట్రి భవిష్యత్తు మా గుత్త ఆధిపత్యమని మేము అనుకోవటం లేదు. ఇది మనందరి సమస్య, ప్రజల సమస్య. తీర్చవలసిన బాధ్యత అందరిపై ఉంది. ప్రతి పక్షంపై కూడా ఉంది. సమ్మెలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయవద్దు. సమస్య వచ్చినప్పుడు పరిష్కారం చేయడానికి అందరం కూర్చుని సమన్వయమైన పరిష్కారం చేసి రాష్ట్రి ప్రగతికి మనం దోహదం చేయాలని మనవి చేస్తున్నాము. ఆఖరున ఒక మాట చెప్పి ముగిస్తాను. ఇది నేను ఆర్థిక మంత్రిగా ప్రవేశ పెడుతున్న నాలుగవ బడ్జెట్, నాలుగవ సప్లిమెంటరీ బిల్లు, ఓట్ ఆన్ ఎక్కౌంట్ కూడా తీసుకుని [illegible] ఈ పదవితో నేను ఉండడం జరిగింది.

ఇక్కడ కొంతమంది ఒక మాట చెలిబుచ్చారు. ఇదే ఆఖరు సెషన్ అవుతుందేమో అన్నారు. ఇది ఆఖరు సెషన్ కాదనే అభిప్రాయంలో నేను ఉన్నాను. ఆఖరు సెషన్ అయితే కావచ్చును. నేను జ్యోతిషం చెప్పదలచుకోలేదు. ఆ ప్రశ్న వచ్చింది కనుక ఒక మాట చెప్పదలచినాను. గత మూడు నాలుగు సంవత్సరాలుగా నాకు బడ్జెటు సమావేశాలలో అనేక మంచి సూచనలు చేసారు. విమర్శలు కూడా చేసారు. మాటు గానే చేసారు. విమర్శ అనేది లేకపోతే చర్చలలో సరైన నిర్ణయాలు రావడానికి ఆస్కారం లేదు. ఏ విమర్శ చేసినప్పటికి. ఎంత మాటుగా ఎంత వేడిగా చేసినప్పటికి అన్నింటిని సహృదయంతో నేను స్వీకరిస్తున్నాను. అన్నింటికి ధన్యవాదాలు చెబుతున్నాము. మన శాసన సభ్యులందరికి నేను వందనాలు చెబుతున్నాను. మన రిసోర్సెస్ ఏ విధంగా పెరిగాయో తమకు తెలుసు. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఏ విధంగా పెరిగిందో తెలుసు. ఈ రోజున ఎప్రాప్రియేషను బిల్లుపై చర్చ ప్రారంభించిన రంగదాసు గారు కూడా ఆఖరున ఈ ప్రభుత్వం మంచి పనులే చేసింది అన్న మాట నేను జ్ఞాపకం చేస్తున్నాను.

శ్రీ సి.వి.కె. రావు :— సర్టిఫికేటు తెచ్చుకున్నారన్న మాట.

శ్రీ పి. రంగారెడ్డి :— మేము అన్ని సమస్యలను పరిష్కారం చేశామని కాని మాలో మాటికి మారు మంది సత్య హరిశ్చంద్రులున్నారని కాని నేను చెప్పడం లేదు. మంచిని మంచిగా స్వీకరించండి. ప్రజలు ఆ విధంగా స్వీకరించారు అనడానికి మాకు రుజువు ఉంది. నిన్న ముఖ్య మంత్రిగారు చెప్పారు. తిరిగి పునరుద్ఘాటించ వలసిన అవసరం లేదు. భవిష్యత్తులో బైట ఉన్నా లోపల ఉన్నా ఈ సమస్యలను పరిష్కారం చేయడానికి కృషిచేద్దాం. ఇదే ఆఖరు సెషన్ అనుకుంటే ప్రజల వద్దకు పెడదాం అనే మాట చెబుతూ ప్లాను ఎక్స్‌పెండిచరు ఏ విధంగా డబుల్, ట్రిబుల్ అనదో చూడండి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—పెరిగిన మాట వాస్తవమే. నాలుగు కోట్ల జనాభా ఉన్న రాష్ట్రం 1200 కోట్లు కలిగిన బిల్లాతో సమానం కాదని గుర్తు చేస్తున్నాము.

శ్రీ కె. వెంగళరావు :—ఏమి చేయాలి బిల్లాను ?

శ్రీ వి. శ్రీకృష్ణ :—అందరం కలిసి వారిని—

శ్రీ వంకా సత్యనారాయణ :— ఛాన్స్ వచ్చినప్పుడు వదిలేపారు.

శ్రీ కె. వెంగళరావు :— ఓంకార్ పార్టీ వాడు బెంగాలులో బిల్లా గురించి చూసుకుంటారు.

శ్రీ ఎమ్. ఓంకార్ :—వారక్కడ చూసుకుంటారు. మనం ఇక్కడ చూడాలి కదా.

శ్రీ పి. రంగారెడ్డి :— ఇన్‌కం టాక్స్ బకాయిలు కట్టించండని కేంద్ర ప్రభుత్వానికి చెబుతాము. సైనాస్సు డిపార్టుమెంటును సైనాస్సు మెక్రటరీని అభినందించవలసిన విద్యుక్త ధర్మం నాకు ఉంది. వారికి నా అభినందనలు. వారు

అనేక విషయాంలో ప్రాపరు గైడెన్స్ ఇచ్చి ఎంకరేజ్‌గా ఉంటూ వచ్చారు. మన రాష్ట్ర ప్రయోజనాలకు దెబ్బ తగలకుండా సలహాలు ఇచ్చారు. దాని వలన మన ప్రాంతానికి ఎటువంటి ఉపకారం జరిగింది. బహిరంగంగా చెప్పవలసిన 1-50 p.m.
అవసరం లేదు. గాని వారిని నేను కన్‌గ్రాట్యులేట్ చేయవలసిన అవసరం ఉన్నది. నా అభినందనలు వారికి తెలియ జేస్తున్నాను. అట్లాగే డిపార్టుమెంటువారు కూడా సహకరించారు. ఇదే నిజంగా అఖరు సెషను అవుతుందేమో అదే మాట వాళ్ళకు కూడా అనిపిస్తుంది కనుక ఇక్కడ శాసన సభలో స్టాఫునందరినీ అట్లాగే వాళ్ళకు కౌన్సిల్ లో ఉండే భాగ్యముకూడా కలిగింది కనుక నేను ఇప్పుడు సాయంత్రంవారికి చెబుతాను అనుకోండి - అక్కడ పని చేస్తున్న స్టాఫుకి ఈ ఉభయ సభల వారికి వీరందరికి ధన్యవాదాలు చెబుతూ మీ అందరియొక్క——

Sri A. Sreeramulu:— Why should you have so much of a doubt about the future ? I do not think there is any ground for you to entertain such a serious doubt.

(శ్రీ) కె. వెంగళరావు:—వారు చెప్పారు. మనం చాల ఆశా వాదులం. మనం ఎప్పుడూ నిరాశగా ఉండకూడదు.

(శ్రీ) పి. రంగారెడ్డి:— దానికి కాదు అధ్యక్షా, ఇప్పుడు కొంతమంది చెప్పివారు కనుక అందులో తప్పు ఏమీ లేదు. అదే ఎడ్వాన్సుగా కొంచెము వందవాలు చెబితే మంచిది చెప్పి అట్లాగే మీకు కూడా వందనాలు చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

Sri A. Sreeramulu:—The Finance Minister has referred to some of the recent events particularly, the strikes and agitations. Let me make it very clear on behalf the Janata Party that we are not instigating strikes we are interested in them but we are interested in settlement of strikes so that we may have a brightfuture for the State. This is our policy. You can take it for granted because you have expressed that doubt we will express our full cooperation for settlement all strikes. I appreciate the statement of the Minister that he has a good Finance Secretary. It is really true. Similarly I have requested the Finance Minister and the Chief Minister to identify competence and efficiency. It is not enough only if we have one gentleman managing the Finance Department, doing efficient service. I only request you very objectively that we should identify competence and efficiency and put such persons in key portfolios and in key departments.

For the outbrust that has been witnessing for the past three months, we must get at the root cause of it. According to me, the root cause is suppression of press for a period of 20months and nobody is bound to witness this total out brust for a period of five or six months. It may be three or four months more. I am sure, the people of India are very wise they are prudent in that, they know

what exactly is freedom, they have proved it beyond anybody's doubt That is why we do not doubt the wisdom of the people.

Finally, I do not consider this to be a final meeting, I am sure there will be another meeting, Anyway the Finance Minister has been extremely cautions as he is cautious in making the allocations to various Departments, in conveying advance farewell felicitations to all the Members. We are bound to meet again. Let there be no doubt about it.

శ్రీ వి. శ్రీకృష్ణ:—ఇప్పుడు మన శ్రీరాములుగారు చెప్పినట్లు నిజంగానే మన ఫై నాన్స్ సెక్రటరీ గారిని అభినందించాలి. దానితో నేను ఏకీభవిస్తున్నాను. మన స్టేటు ప్లానుల విషయం రెవ్యూ చేయడంలో ఫస్ట్‌క్లాసు ఆయిన రెవ్యూ వారి మనం బడ్జెట్ సెషన్‌కి ప్రొవైడు చేశారు. తరువాత వారు మనకు ఎన్ లైటెన్ చేసిన ఆర్టికల్స్ కూడా పత్రికలలో అప్పుబప్పుడు చూశాము. నేను కోటు చేశాను కూడా. అంతా మనకు ఇట్లాంటి డిపార్టుమెంటల్ హెడ్స్ కనుక ఉంటే మనకు చాల ఉపయోగము. అయితే ఒక చిక్కు ఏమిటంటే నేను మళ్లీ మళ్లీ రిపీటు చేసినా ఎవరు ఎంత సమర్థులు ఉన్నా ఇంకో పార్టీ వచ్చినా ఏమైనా గాని మన దేశంలో సమస్యలు పరిష్కారం కావు. ధరలు ఎందుకు ఒక లెవలులో ఆట్టే పెట్ట లేకపోతున్నాము? అన్ ఎంప్లాయిమెంటు ఎందుకు సాల్వు చేయలేక పోతున్నామో ఆది అర్థము చేసుకుంటే చాలు. బేసిక్ స్ట్రక్చరులోనే మార్పు లేకుండా ఊరికే మనం ఉపన్యాసాలు ఇచ్చినా వేలు కోట్లు చెప్పినా మన ఫై నాన్సు సెక్రటరీగారు ఎంత సమర్థులు అయినా ఏమీ చేయలేరు. పాలసీ నిర్ణయించవలసింది మనం కాబట్టి బేసిక్ స్ట్రక్చరులో మార్పు లేకుండా ఒక్క జిల్లా మొత్తం ఆంధ్రదేశం అంతా కలిసిన కిమ్మత్తు చేస్తున్నాడు మనం ఎన్నేళ్లు ఉంటాము. అందుచేత ఆ పోలీసు అవ్‌హోల్డు చేయడానికి మనం అంతా తోడ్పడితే దేశం బాగు పడుతుంది.

శ్రీ ఎమ్. ఓంకార్:—సమ్మెలు ఉవ్వెత్తుగా రావడానికి ప్రధాన కారణం పెట్టుబడిదారీ, భూస్వామిక ఆర్థిక వ్యవస్థ అతి తీవ్రమైనటువంటి సంక్షోభములో పడడంవల్ల నే, ఎవరూ రెచ్చగొడితే వచ్చింది కాదు. వాళ్లయొక్క కష్టాల మూలంగా వచ్చినటు వంటిది. పోతే నేమ ఓరియంటల్ మేన్యుస్క్రిప్టు రిసెర్చి లైబ్రరీ ఇన్‌స్టిట్యూట్ గురించి కొన్ని విషయాలు చెప్పాను. దాని మీద తీవ్ర మైన విచారణ జరిపించాలని కోరుతున్నాము ఎందుకంటే పి హెచ్.డి. డిగ్రీలు చేసే ఉన్నతమైన బాధ్యత దానికి అప్పజెప్పారు. అందులో వినిస్టరు గారికి వ్యాయాలంటే అది తెలియదు. ముఖ్యమంత్రిగారి క్రింద ఉందా? లేకపోతే విద్యా శాఖామంత్రిగారి క్రింద ఉందా? లేకపోతే సాంకేతిక విద్యాశాఖామంత్రిగారి క్రింద ఉందా? ఈ ముగ్గురిలో ఎవరి దగ్గర ఉంది? నాకు తెలియదు. అది నాకు ఇబ్బంది అయిన సమస్య. ఇప్పటికైనా ఉపాధ్యాయుల దగ్గర మొదలుకొని డాక్టర్లు పత్రికా జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు కార్మికులు వారు అందరూకూడా అనేక రకాల సమ్మె ఆందోళన ఉన్నది కనుక మరి వాటినన్నిటిని దృష్టిలోకి తీసుకొని సమస్యలు పరిష్కరించడం కోసం పూనుకొంటారా?

(శ్రీ సి.వి.కె. రావు:—అధ్యక్ష మహాశయా, వాళ్ళు కొంచెము ఇప్పుడు ఆఖరి ఉపన్యాసాల ధోరణి చూస్తూ ఉంటే ఇది లీవు చేకింగు క్రింద కనబడుతోంది. డిమోక్రసీలో లీవు చేకింగు అనేది ఉండదు ఏమైనప్పటికీ కూడా ఇప్పుడు నేను ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను మన ఫంక్షన్స్ అక్కడక్కడే లోపము ఉన్నప్పటికీ కూడా నేర్చుకోవలసిన పాఠాలు ఉన్నాయి ఈ రోజు టీచర్సు అందరూ కలిసి ఇక్కడికి వచ్చి సమావేశము అయి ప్రజా ప్రతినిధులు చర్చించారు. అందులో ఆ టీచర్స్ దగ్గరికి ఇక్కడ మన లీడర్ ఆఫ్ ది హౌసు ముఖ్యమంత్రి గారు కూడా వెళ్లి ఉపన్యాసము ఇచ్చారు.

(శ్రీ కె. వెంగళరావు:—ఇది అసత్యమైన మాట నేను వాళ్ళు రాకముందే వాళ్ళ సమస్య పరిష్కారం చేశాము. వాళ్లు నా దగ్గరకు వచ్చి చాల సంతోషము వ్యక్తపరిచారు.

(శ్రీ సి.వి.కె. రావు:—మీరు మమ్ములను బుట్టలో వేయడానికి ప్రయత్నం చేయడం ఇది ఒక అంశము క్రింద చెబుతాను. ఇదివరకు మీ మాటలు నమ్మాము గాని, ఇందులో అపరిష్కృతము అయినటువంటివి ఉన్నాయి. యు జి.సి. పేస్కేల్సు విషయంలో ఒక 1—1—1978 నుంచి కొన్ని పరిష్కరించారు. మొత్తం 10 లో మూడు పరిష్కరించారు.

(శ్రీ కె. వెంగళరావు:—ఇప్పుడు వారు వచ్చి నా దగ్గర థేంక్సు చెప్పి వెళ్లారు, వారు థ్యాంక్సు చెప్పి వెళితే మీరు చెప్పరా?

(శ్రీ సి.వి.కె. రావు:—మీకు ఎవరు థేంక్సు చెప్పరు, ఎవరు సలాములు పెట్టరు! మిమ్ములను వారు అభినందించారు. ఏమైనా ఇందులో అపరిష్కృతము అయినవి కొన్ని ఉన్నాయి నాకు తెలుసును. నేను వాళ్ళను తీసుకు వస్తాను. పరిష్కారం చేసేస్తారా? అప్పుడు థేంక్సు తీసుకోండి. వా దగ్గర తీసుకోండి. వారి విషయం ముఖ్యమంత్రిగారిని చాల నమ్రతయంతో ఉండి అది పరిష్కరించమని కోరుతున్నాను. అది చాల డిమోక్రటిక్ వేలో ఉంది. పవర్సు ఏమీ కాదు. అందోళన కాదు. స్ట్రైకింగు ఏమీ కాదు కనుక దానిని వెంటనే పరిష్కరించమని కోరుతున్నాను.

(శ్రీ యం. వాగిరెడ్డి:—అధ్యక్షా, ఈ మధ్యకాలములో వచ్చిన అనేక 2-00 p. m.
సమస్యలను ఈ ప్రభుత్వము కాగానే పరిష్కరించివది. ఇంక్రిమెంటర్ డాక్టర్స్ విషయము, సెంవారీ ఎంప్లాయీస్ విషయము, ఆర్.టి.సి. వారి సమస్యలు పెండింగులో వున్నాయి. సమావేశము అయిపోతున్నది. వీటికి సంబంధించిన మంత్రులు అయా సమస్యలను పరిష్కరించడానికి పూనుకోవాలి. ఇదివరకు అయా శిల్పాల సభ్యులను సమావేశపరిచి వారికి వున్న సమస్యలు ఏమిటి అనే ముఖ్యమంత్రి గారు డిస్కస్ చేస్తూ వుండేవారు. కాని ఈ సారి కాంగ్రెసు పార్టీ యమ్.యల్.ఏ. లనే పిలిచి కన్సల్ట్ చేశారు. కాంగ్రెస్ వారికే సమస్యలుండి మాకు సమస్యలు వుండవనా? అందువల్ల పత్రిపక్ష సభ్యులను కూడా పిలిచి

(శ్రీ) జె. వెంగళరావు :—వారికి కావలసిన మెట్ట వరి విషయము ఒప్పుకున్నాము. నాగిరెడ్డిగారి వెంట విడుగురాళ్ళ వెళ్ళి ఉపన్యాసము కూడ చేసి వచ్చాము.

(శ్రీ) వంకా సత్యనారాయణ :— నాగిరెడ్డిగారే కాదు. అసలు ఆయా జిల్లాల యమ్.యల్.ఏ. లను పిలిచి ఇదివరకు మాదిరి ఎందుకు కన్వల్టు చేయలేదు?

(శ్రీ) జె. వెంగళరావు :—మేము పెట్టుకున్నది పార్టీ మీటింగ్. అధికారులను ఎవ్వరిని పిలువలేదు. అధికారులను పిలిచివుంటే మిగతాపార్టీల గౌరవ సభ్యులను కూడ పిలిచి వుండేవారము కదా.

Sri P. Ramachandra Reddy (Sangareddy) :—For the sake of convenience we are meeting in the Chambers of the Chief Minister. Except that we are not using. A letter is issued on behalf of the Party Secretary and not from the Chief Minister. We are discussing purely party matters.

Sri V. Srikrishna :—Sri Nagireddy is making a suggestion to the Finance Minister.

(శ్రీ) జె. వెంగళరావు :—ఆ సజేషన్ మంచిదే. నాగిరెడ్డిగారి నియోజక వర్గానికి వెళ్ళాను. వారు నా వెంట వున్నారు.

(శ్రీ) వి. (శ్రీ)కృష్ణ :—ఆయన ఒక్కరికి చేస్తే సరిపోతుందా ?

Sri S. Jaipal Reddy :—As all of of us know the Junior Doctor are on strike. I am not going into the merits of the matter. I would like to stress the urgency and imperative need for settling the problem. Our respectful Finance Secretary can be set into service to settle the problem. There is the need for the Government to take fresh look into the problem.

(శ్రీ) పి. సవ్యాసిరావు :—అధ్యక్షా, 40 రోజులనుంచి చర్చలు బాగానే జరిగాయి. కొన్ని సందర్భములో మంత్రులు ముందుకువచ్చి కొన్ని సమస్యలకు సమాధానము చెప్పకపోవడంవల్ల పరిష్కారము కాకుండా వుండిపోతున్నాయి. అయితకు మీరు చెప్పలేకపోతున్నారు. ఆరోగ్యశాఖకు చెందిన సమస్యలున్నాయి. వెంటనే పరిష్కరించేట్లు చూడాలి. మేము ప్రశ్నలు వేస్తే అన్ని డిస్‌అలౌడ్ అని వస్తున్నవి ఈ యిబ్బందిని తమరు ఆలోచించి భవిష్యత్తులో తమరు ఒకటి చేస్తే బాగుంటుంది. తమరు కోపము తెచ్చుకోవద్దు. ఇదంతా ఎవరికో అప్పగిస్తారు. వారికి యిష్టమువున్న వేళ్లే వారు వేస్తారు. వాని మాత్రము రెండు ప్రశ్నలే వచ్చాయి. 60 వేశాను.

మిస్టర్ స్పీకర్ :—వచ్చే సమావేశము వుంటే పరిశీలిస్తాము.

(శ్రీ) పి. సవ్యాసిరావు :—మంత్రులు చేసిన వాగ్దానాలు నూటికి నూరు పాళ్ళు అమలు జరిగేవిధంగా చూడాలి. ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల

కష్టాలు వారి కష్టాలు అని భావించి అంతరం కలిగి ముందుకు వెళ్ళేటట్లు చూడాలని కోరుతున్నాను.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—సర్కారు జిల్లాలోని తీరప్రాంతపు ప్రజల నుంచి అనేక పిటిషన్స్, టెలిగ్రామ్స్ వస్తున్నాయి. విపరీతమైన గాలివాన వల్ల రెండవ పంట దెబ్బతిన్నది. ఈస్టరన్ డెల్టాలోను, వెస్టరన్ డెల్టాలోను పంటలు దెబ్బతిన్నాయి. రైతులను హెరాస్ చేసి కిస్తులు వసూలు చేస్తున్నారు. రైతు కిస్తు కడతాడు. కాని కొంత రైతు యిక్వటేసిక అవసరం మాత్రం వుంది. ఆ అవకాశమును కలుగచేయాలని కోరుతున్నాను. పిక్చర్స్ లలో అన్ రెస్టు వుంది. వారి సమస్యలు వున్నాయి. ప్రభుత్వము వాటిని వెంటనే పరిష్కారము చేయాలని కోరుతున్నాను.

(శ్రీ) కుడిపూడి ప్రభాకరరావు :—జూనియరు డాక్టర్లు స్ట్రయిక్ విషయం. యంగ్ బ్లడ్. బొరపాటు జరిగితే దిద్దుకోవచ్చు. పంతాలు పట్టింపులతో కాకుండా ముఖ్యమంత్రిగారు గత 3 సంవత్సరాలలో ఎన్నో సమస్యలను పరిష్కారము చేసినట్లు చెబుతున్నారు. ప్రొలాంగ్డ్ యాజిటేషన్. ఇప్పుడైనా సామరస్యముగా పరిష్కారము చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

(శ్రీమతి) జె ఈశ్వరీబాయి :—అబాజిషన్ అబొజిషన్ సేక్ కి కాదు. ప్రజల సమస్యల గురించి చెబుతున్నాము. ప్రభుత్వము కొన్ని ఒప్పుకున్నారు. ఈ సమావేశము బాగానే నడిచింది. కేంద్రములో ప్రతిపక్షమువారిని కూడ పిలిచి ప్రతి సమస్యపైన కన్సల్ట్ చేస్తున్నారు. ఇదివరకు మనరాష్ట్రం కూడ అటువంటి ప్రాక్టీసు వుండేది. ఇప్పుడు ఎందుకు కన్సల్టు చేయడములేదు కనుక మన ప్రభుత్వము కూడ ప్రతిపక్షము వారితో ప్రధాన సమస్యపైన డిస్కసు చేసి డెసిషన్స్ తీసుకోవాలని కోరుతున్నాను. జూనియర్ డాక్టర్లు విషయము, షార్ట్ నోటీసు క్వశ్చన్ కూడ అడిగాను. వారు కొన్ని డిమాండ్స్ ప్రభుత్వము ముందు పెట్టారు. అన్నింటిని కాకపోయినా కొన్నింటిని అయినా ఒప్పుకుంటే బాగుంటుంది. నేను యించుమించు 100 క్వశ్చన్స్ వరకు పంపితే ఈ 40 రోజుల సమావేశములోను అప్పుడప్పుడు కొద్ది క్వశ్చన్స్ మాత్రమే వచ్చాయి. అన్ని క్వశ్చన్స్ వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను.

(శ్రీ) జె. వెంగళరావు :—గౌరవ సభ్యులు చెప్పిన మాటలు విన్నాము. ఆలోచిస్తాము.

Sri P. Ranga Reddy:—I convey my thanks once again Sir.

Mr. Speaker:—The question is;

"The Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1977 be taken into consideration."

Motion was adopted and the Bill was considered.

Mr. Speaker:—The question is;

"That Clauses 2,3 and the Schedule do stand part of the Bill.

The Motion was adopted and Clauses 2,3 and the Schedul were added to the Bill.

Mr. Speaker:—The question is:

That Clause 1, Enacting Formula and Long Title do stand pa of the Bill.

The Motion was adopted and Clause 1. Enacting Formula an Long Title were added to the Bill.

Sri P. Ranga Reddy:—Sir, 1 beg to move,

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 1977 b passed."

Mr. Speaker;—Motion moved.

The question is.

"That the Andhra Pradesh Appropriation (No. 2)tEill, 197 passed "

The motion was adopted and the Bill was passed.

2-10 p.m.

THE ANDHARA PRADESH AGRICULTURAL PESTS AND DISEASES (AMENDMENT) BILL, 1976,

Mr. Speaker:—Now, the Minister will reply.

(శ్రీ కె. చొక్కారావు:—గౌరవ సభ్యులు చేసిన సూచనలను ప్రభుత్వ దృష్టిలో పెట్టుకొని వీలై నంతవరకూ అమలు పర్చటానికి ప్రయత్నిస్తుందని మనవి చేస్తూ దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ ఎమ్.నాగిరెడ్డి:— పెస్టిసైడ్స్ చల్లటానికి అయ్యే ఖర్చు మొత్తం వారే భరించాలన్నారు. మంత్రిగారు దాని గురించి ఆలోచించాలి. హెలికాప్టర్ ద్వారా స్ప్రే చేసే విషయం గురించి కూడా ఆలోచించాలి.

(శ్రీ కె. చొక్కారావు:—నిధులకు అవకాశంవున్నప్పుడు అమలు చేయడానికి ప్రయత్నిస్తాము.

Mr. Speaker:—The question is:

"That the Andhra Pradesh Agricultural Pests and Diseases (Amendment) Bill, 1976 be taken into consideration.'

The motion was adopted.

Mr. Speaker:—The question is :

"That Clauses 2 to 11 do stand part of the Bill."

The motion was adopted and clauses 2 to 11 were added to the Bill.

CLAUSE 1

Mr. Speaker:—The question is:

In clause 1, for '1976' substitute '1977'.

The Motion was adopted.

(PAUSE)

The question is:

"That Clause 1 as amended do stand part of the Bill."

The Motion was adopted and the clause 1 as amended was added to the Bill.

ENACTING FORMULA

Mr. Speaker:—The question is:

"In the Enacting Formula, for 'Twenty seventh, substitute 'Twenty-eighth'.

The Motion was adopted-

Mr. Speaker:—The question is:

"That the Enacting Formula as amended do stand part of the Bill."

The Motion adopted and the Enacting Formula as amended was added to the Bill.

Mr. Speaker:—The question is:

"That the Long Title do stand part of the Bill."

"The Motion was adopted and the Long Title was added to the Bill."

Sri J. Chokka Rao:—Sir. I beg to move.

That the Andhra Prodesh Agricultural Pests and Diseases (Amendment) Bill, 1976, be passed.

Mr. Speaker;—Motion moved.

The quesion is:

"That the Andhra Pradesh Agricultural Pests and Diseases (Amendment) Bill, 1976, be passed.

The Motion was adopted and the Bill was passed.

Rulings By The Chair

Re: (1) The A. P. Agricultural Produce and Linestock Markets, (Amendment) Bill 1977, not being a money Bill,

Mr. Speaker:—On the 16th July, 1977, Sri C.V.K. Rao raised a point of order that the Andhra Pradesh Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 1977 (L. C. Bill No. 4 of 1977) is a Money Bill and that its introduction in the Legislative Council is opposed to the provisions of Article 198 (1) of the Constitution. I then gave my ruling that it was not a Money Bill and announced that I would give my reasons later. I now proceed to give the reasons.

A Money Bill is defined under Art. 199 of the Constitution. Broadly speaking, it means a Bill the main purpose of which is either to impose a charge upon public funds or to impose a charge upon the people, i. e. a tax The Bill under consideration does neither. It merely states that sums illegally collected by traders and commission agents from the growers and purchasers shall bc repaid by them and provides a machinery for their recovery. Hence the Bill is not a Money Bill.

re : Privilege Motion given notice of by Sri A. Sriramulu and others, against the Finance Minister (disallowed).

Mr. Speaker :— On 15th July, 1977 Sarvasri A. Sreeramulu, Vijaya Sikamani, S. Jaipal Reddy, Syed Hasan, N. Venkataratnam and Smt. J. Eshwari Bai gave notice of a privilege motion against the Finance Minister which reads as follows :

> "On 24-6-1977 the Hon'ble Minister for information and Finance while answering supplementaries on question No. 62 affirmatively stated that no action was taken on any newspaper during the Emergency under the censorship guidelines. It was brought to his notice that the Sub-Editor of Rahnuma-E-Deccan was sacked under pressure of the Information Department. Even then the Minister persisted in reiterating his earlier stand that no action was taken under the censorship guidelines. A copy of the questions and answers given by the Minister is enclosed.
>
> We have concrete evidence that the management took severe action against Sri Shibli Yazdari and finally removed him from service. A Copy of the notice given by the management to the Sub-Editor Sri Shibli Yazdari is enclosed. The Hon'ble Finance Minister thus deliberately concealed information and misled the House. He has thus comitted contempt of the

House amounting to breach of privilege. This question of breach of privilege may, therefore, be admitted and referred to the Privilege Committee".

2. I have sent a copy of the Privilege motion to the Finance Minister for factual verification, on 19th July, 1977. Accordingly, the Finance Minister has sent his reply which reads as under :

"No action was taken on any newspaper during Emergency under the Censorship guidelines. Whenever any newspaper publised or commented on any subject violating the Censorship guidelines, the attention of the Editor was drawn to that and he was directed to submit such comments or reports for scrutiny and clearance. After this generally they avoided such comments. Besides this no action was taken on any newspaper.

The Rahnuma-E-Deccan in its issue dated 16-11-1975 commented editorially on the activities of "Jamaat-e-Islami" a banned organisation at that time. The attention of the Editor was drawn to this by the Director of Information & Public Relations through a letter dated 20-11-1975 and he was directed to submit such items for clearance in future. A copy of this letter is placed below for perusal. Besides this no action as such was initiated on the neswspaper. The Department is in no way concerned with the suspension orders issued by the management of Rahnuma-E-Deccan to the Sub-Editor, as alleged in the notice".

3. It may also be noted that in the letter sent by the Director of Information and Public Relations, to the Editor Rahnuma-E-Deccan, the attention of the Editor was drawn to the editorial published in the issue of the paper dated 16th November, 1975 and was further informed that publication of such editorials without pre-censorship was highly objectionable, and failure to comply with the directive will be dealt with very severely under the Censorship Act/Defence and Internal Security of Indian Rules.

4. From the above it is seen that the Finance Minister has not misled the House or concealed anything from the members of this House while answering the supplementaries, much less wilfully or deliberately. There appears to be no case of breach of privilege. The privilege motion is therefore, disallowed.

Message from the Chairman, A.P. Legislative Council.

Mr. Speaker :—I have received a communication from the Hon'ble Chairman, Andhra Pradesh Legislative Council. The following is the Message.

"In accordance with rule 138(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I am to intimate that the Andhra Pradesh Legislative Council has agreed at its sitting held on the 28th July, 1977, to the following amendments made by the Andhra Pradesh Legislative Assembly to the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 1977 (L. C. Bill No. 4 of 1977), namely :—

(1) in clause 1—

(a) Omit the brackets and figure "(1)"

(b) Omit sub-clause (2) ;

(c) in the marginal note, omit the words "and commencement"

(2) in clause 2, in the opening paragraph, for the words "shall be inserted" substitute the words "shall be and deemed always to have been inserted."

Yours faithfully,

Sd.

Chairman,

Andhra Pradesh Legislative Council."

Ruling by the hon. Speaker

re : Pending privileges motions

Mr. Speaker :—The Privilege motion notice given by Sri N. Venkataratnam, M.L.A., against the Minister for Endowments regarding the auction of temple lands in Guntur. Remarks from the Minister for Agriculture are awaited.

The Privilege motion notice given by Sri E. Ayyapu Reddy, Sri A. Sreeramulu and P. Janardhan Reddy, M,L,As. against the Chief Minister regarding the refusal of parole to Sri Yelamanchali Sivaji, detenue. Remarks from the Chief Minister are awaited.

The Privilege motion notice given notice of by Sri C.V.K. Rao, Sri Syed Hasan, Sri N. Venkataratnam and Sri J. Damodhara Rao, M.L.A., against the Minister for Municipal Administration regarding

the false and inncorrect reply given by the Minister relating to the payment of Municipal taxes by the residents of Chanchalguda is being referred to the Minister for Municipal Administration for his remarks.

The Privilege motion given notice of by Sri N. Venkatratnam M.L.A. against (1) Dr. P. Lakshmana Rao, Superintendent, Government General Hospital, Guntur; (2) Sri K. Rajamallu, Minister for Health and Medical and (3) Printer, Publisher and Guntur Correspondent of Andhra Jyothi, Vijayawada.

I have received it today, the 28th July, 1977 and it is under examination.

The other Privilege motion given notice of by Sri C.V.K. Rao, against the Special Officer and Commissioner, Kakinada Municipality is being referred to the Privileges Committee.

ANNOUNCEMENT

re : Statistics for the meeting of the Assembly.

Mr. Speaker :—These are the Statistics for the meeting of the Assembly from the 17th June, 1977 to the 28th July, 1977.

1.	No. of days for which the Assembly sat.	.. 31
2.	No. of hours for which the Assembly worked.	.. 164 hrs. and 40 mts.
3.	No. of speeches made by the Ministers	.. 231
4.	No. of speeches made by the Members.	.. 746
5.	No, of Starred Questions answered orally.	.. 433
6.	No. of supplementaries.	..1704
7.	No. of answers to Un-starred Questions placed on the Table of the House (Printed List)	.. 165
8.	No. of Short Notice Questions answered.	.. 62
9.	No. of answers to starred questions placed on the Table on 2-7-1977 as per the orders of Hon'ble Speaker.	.. 41
10.	No. of answers to Un-starred Questions placed on the Table of the House on 28-7-1977 as per the orders of the Hon'ble Speaker.	.. 59
11.	No. of Notices under Rule 329 Admitted.	.. 81

12.	No. of Call Attention Notices Admitted and statements made by the Ministers.	.. 53
13.	No. of Bills passed.	.. 9
14.	Composition of the House as on 28-7-1977:	
	Congress	.. 232
	Janata Party	.. 33
	Communist Party of India	.. 8
	Majillis-ittehadul-Muslimeen	.. 1
	Communist Party (Marxists)	.. 1
	Republican Party of India	.. 1
	Indipendents	.. 3
	Vacant	... 9
	Total	: 288

Mr. Speaker :—With the consent of the House,

The House stands adjourned sine die the House then adjourned sine die.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Thirtyfirst Day of the Tenth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 28th July, 1977.

Note : Answers to starred and unstarred Questions placed on the Table on 28th july 1977 are printed in this book. For other proceedings of 28th July 1977. Book No. (4) Vol-IX may be seen.

The House met a Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

ANSWERS TO 41 STARRED QUESTIONS PLACED ON THE TABLE, AS PER ANNOUNCEMENT MADE BY THE HON. SPEAKER

Manufactre of High Protein "Sev'or "Muruku".

436—

Q. No. *6889. Sri Nallapareddi Sreenivasul Reddi :—Will the Minister for Woman Welfare be pleased to state :

(a) Whether it is a fact that High Protein 'Sev' or 'Muruku' will be manufactured at the Ready-To-Eat Food Processing Factory of the Andhra Pradesh Child Nutrition Council at Hyderabad ;

(b) When will the production be started ;

(c) What is the capital investment ;

(d) What will be the annual production ; and

(e) How are the children benefitted by this ?

A—

(a) Yes Sir.

(b) Now the Factory has come to regular Production stage and/the production will be started very shortly.

(c) Rs. 75,36,294-00 CARE's share. Rs. 15,80,699-00 State Government's share.

(d) 4000 Matric Tons per year.

(e) The supply of this food will help to provide nutritive supplement to meet the caloroc requirement of children to ensure healthy physical and mental growth. Health hazards due to unhygienic conditions of cooking at village level will also be eliminated.

INDUSTRIES STARTED BY A.P.S.I.D.C.

437—

Q. *8733 Sri N.Sreenivasul Reddi:—Will the Chief Minister be pleased to state :

(a) The Industries started by the Andhra Pradesh State Industrial Development Corporation since its inception individually or in collaboration with others :

(b) The Industries that are going to be started in the next five years ; and

(c) Whether the industries started by the Andhra Pradesh Industrial Development Corporation are running on profits ;

A—

(a) & (b) A list of industries started since inception and to be started in the next five years by he Andhra Pradesh Industrial Development Corporation Limited is enclosed.

(c) Out of 134 industries 70 units have gone into production 33 are running on profits while 27 are running on loss. The remaining 10 were commissioned very recently.

LIST OF INDUSTRIES PROMOTED OR ASSISTED BY THE ANDHRA PRADESH INDUSTRIAL DEVELOPMENT CORPORATION SINCE INCPETION

S. No.	Name of the Company/ Project and location	Products	Status	Estimated capital Cost Rs. lakhs
Subsidiaries :				
1.	Acetic Acid Plant, Hyderabad ..	Acetic Acid	P	35
2.	Indo-Nippon Precision Bearings Ltd.,	Precision Bearing	P	683
3.	Sponge Iron India Ltd., Paloncha	Sponge Iron	I	1,200
4.	Marine Electronics Equipment, Visakhapatnam.	Electronic Devices	I	100
Joint Ventures :				
5.	Andhra Mechanical & Electrical Industrial Ltd., Hyderabad.	Switch Gears	P	40
6.	Associated Glass Industries Ltd., Hyderabad.	Crystal Wear	P	450
7.	Alkali Meals Pvt., Ltd., Hyd'bad	Sodium Metal	P	35
8.	A.P. Automobile Tyres & Tubes Ltd., Guntur Dist.	Automobile Tyres & Tubes.	I	3,500
9.	A.P. Carbides Ltd., Kurnool Dist.	Calcium Carbides	I	660
10.	A.P. Fibres Ltd., Srikakulam Dt.	Jute Products	I	660
11.	A.P. Heavy Machinery & Industries Ltd., Krishna Distritt.	Industrial Machinery	I	2,000
12.	A.P. Industrial Gases Ltd., Khammam Dist.	Oxygen & Acetylene	I	100
13.	A.P. Lightings Ltd., Anantapur Dist.	G.L.S. Lamps	I	160
14.	A.P. Rayons Ltd., Warangal Dt.	Rayon Grade Pulp	I	2,750
15.	A.P. Refractories Ltd., Vizag District.	Refractories		1,500

(1)	(2)	(3)	(4)	(5)
16.	A.P. Steels Ltd., Khammam District.	Steel Billets	P	535
17.	A.P. Tanneries Ltd., Vizag Dist.	Finished Leather	I	153
18.	Brake Liners & Clutch Facings, Cuddapah District.	Brake Liners & Clutches	I	100
19.	Business Machines India Ltd., Srikakulam District.	Typrewriters & Calculabtors	P	100
20.	Caustic Soda, Srikakulam Dist.	Caustic Soda	I	1,600
21.	Chandrika Electronics Ltd., Hyderabad.	Tape-recorders	P	45
22.	Coastal Papers Ltd., East Godavari District.	Paper	P	98
23.	Coromandel Agro Products Ltd., Prakasam District.	Cotton Seed oil	I	70
24.	Deccan Fibra Glass Ltd., Mahaboobnagar District.	Fibre Glass	I	900
25.	Delta Paper Mills Ltd., West Godavari Dist.	Paper	I	480
26.	Detergents Indian Ltd', Cuddapah District.	Synthetic Detergents	I	250
27.	East Coast Salt & Chemicals Ltd., Srikakulam District.	Salt	I	78
28.	Fatty Acids & Glycerine, Guntur Dist.	Fatty Acids & Glycerine.	I	260
29.	Ferro Electrics Ltd., Hyderabad	Ferrite rods	P	15
30.	Gangappa Cables Ltd., Hyderabad.	Enamelled Winding Wires	P	127
31.	Godavari Plywood Ltd., East Godavari District	Plywoods	P	142
32.	Hyderabad Connectronics Ltd., Medak District	Connextors	I	245
33.	Instronics Components India Ltd., Chittoor Dist.	Capacitors	I	100
